విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 26, జనవరి 2024 | 8 పేజీలు

రూ. 575 కోట్లతో నగర పాలకసంస్థ బడ్జెట్: మేయర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : 2024-25ఆర్థిక సంవత్సరానికి నగర పాలక బడ్జెట్ రూపొందించారు. అన్ని ఖాతా పద్దుల కింద సాధారణ, మూలధనంలో రాబడి ప్రారంభం నిల్వతో సహ ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.575.93 కోట్లు రాబడిగాను, ఇందులో రూ.5002.76 లక్షలు ఖర్చుగా నిర్ణయించారు. రూ.73.17 కోట్లు మిగులు నిల్వగా అంచనా వేశారు. నగర మేయర్ కె.సురేష్ బాబు అధ్యక్షతన నగరపాలక సంస్థ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర ఉ పముఖ్యమంత్రి ఎస్.బి. అంజద్ బాషా, నగర పాలక సంస్థ కమిషనర్ జి. సూర్యసాయి ప్రవీణ్ చంద్, నగరపాలకసంస్థ అధికారులు, కార్పోరేటర్లు పాల్గొన్నా రు. ఇందులో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎస్సీ, ఎస్టీలు, వికలాంగులకు, స్త్రీ శిశుసంక్షేమం కోసం నిధులను కేటాయించారు. నికర నిధుల్లో 40శాతం నిధులను మురికి వాడలలో అభివృద్ధి పనులకు హెచ్చించను న్నారు. ఎస్సీలకు రూ.4.26 కోట్లు,

-7లో

ప్రజాస్వామ్యంలో.. ఓటు వజ్రాయుధం

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి, జనవరి 25: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం రాయచోటి బంగ్లా వద్ద నున్న జూనియర్ కాలేజీ మైదానంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఓటరు చైతన్య అవగాహన ర్యాలీని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జూనియర్ కాలేజీ మైదానం నుంచి బంగ్లా కూడలి, రాణా, డా.బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే కూడలి మీదుగా మాసాపేటలోని సాయి శుభ కళ్యాణ మంటపం వరకు కొనసాగింది. ర్యాలీలో కళాశాల, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం కళ్యాణ మండపంలో ఓటరుగా నమోదు కావల్సిన ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వచించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ... ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన ఓ వరం. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన ఓటు హక్కుపైనా, ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది. మరింత మంది యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్ల మన భవిష్యత్తును నిర్ణయించుకునే అధికారం, మన సంక్షేమాన్ని గురించి ఎంచుకునే హక్కు ముఖ్యంగా ఒక మంచి ప్రజాప్రతినిధిని ఎన్నుకునే బాధ్యత ఇవన్నీ ఓటు హక్కు ద్వారా సాధించేవే. నోటు కోసం, మద్యం కోసం ఓటు హక్కు దుర్వినియోగం కారాదు. కొంతమంది ఓటు హక్కును వినియోగించుకోవడమే మానేశారు. ఇది ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రమాదకరం. ఓటు అనేది మన హక్కు మాత్రమే కాదు ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజలు అవగాహనతో ఓటు హక్కును వినియోగించుకోవాలి. 18 సంవత్సరాలు దాటిన యువతీ యువకులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా దరఖాస్తు చేసుకొని నమోదు కావాలి. ఓటు హక్కు ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రంగస్వామి మాట్లాడుతూ... స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజాస్వామ్యం బలపడాలంటే ఓటు కీలక పాత్ర పోషిస్తుంది. బాధ్యత కలిగిన పౌరుడిగా ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయి

-2లో

దుష్ట పాలనకు చరమగీతం

- వైసీపీని భూస్థాపితం చేయాలి
- సైకో జగన్ని ఇంటికి పంపుదాం
- 2024 ఎన్నికల్లో అధికారంలోకి వస్తాం
- మహిళా సంక్షేమమే టీడీపీ ధ్యేయం
- రా.. కదలి రా.. సభను విజయవంతం చేద్దాం

రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని భూస్థాపితం చేయాలని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విశాలాంధ్రతో మాట్లాడు తూ జగన్ పాలనలో రాష్ట్రం 30 ఏళ్ల వెనక్కిపోయిందని, హైదరాబాద్ వెలిగిపోతుంటే అమరావతి వెలవెలపోతోందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నిద్రలేని కాళ రాత్రులు ప్రజల గడిపారని, సైకో పాలనను అంతమొందించడానికి చమరగీతం పాడాలన్నారు. అసమర్థుడి పాలనలో రాష్ట్రం కొంతవరకు నష్టపోతుందని, కానీ దుర్మార్గుడు పాలకుడైతే రాష్ట్రం కోలుకోలేని విధంగా దెబ్బతింటుందని విమర్శించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 27న

-7లో

రాజకీయ లబ్ధికోసం నాపై విమర్శలు: ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి రాజకీయ లబ్ధికోసమే నాపై విమర్శలు గుప్పిస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ ప్రొద్దుటూరులో జరిగే అభివృద్ధి సంక్షేమం గురించి మాట్లాడని వ్యక్తి టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్ అని, కేవలం తనపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని, ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బంగారు వ్యాపారస్థులపై దాడులు చేయించి సానుభూతి కోసం ఆందోళన చేస్తున్నట్లు పేర్కొనడం పట్ల ఎంతవరకు సమంజసం అన్నారు. ఒక వ్యక్తి పట్ల అపద్దాలు చెప్పడం వల్ల వ్యక్తిత్వం ఎంత దెబ్బ తింటుందో తెలుసుకోవాలన్నారు. పుల్లయ్య అనే వ్యక్తి 7మద్యం బాటిల్లు తీసుకెళ్లడంతో ఎస్ఈబి అధికారులు పట్టుకుంటే పుల్లయ్య తల్లి చనిపోతే దహన సంస్కారాలు చేసేందుకు బంధువులు వస్తే మద్యం బాటిలు ఉన్నాయని పోలీసులు పుల్లయ్య అనే వ్యక్తిపై కేసు పెట్టడంతో తానే స్వయంగా వెల్లి ఎస్ఈబి అధికారులతో మాట్లాడి విడిపించానన్నారు. అలాగే టిడిపికి చెందిన దస్తగిరికి మహబూబ్ బాష

-2లో

ఆసరాతో మహిళలకు లబ్ధి

రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు- తన హయాంలోనే అభివృద్ధి

ప్రభుత్వానికి అండగా ఉండాలని వినతి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని, లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా వ్యవహరించడం జరుగుతోందని జమ్మల మడుగు శాసనసభ్యులు డా.మూలె సుధీర్‌రెడ్డి ఉద్ఘాటించారు. గురువారం స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులోని ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఆసరా పథకం నాలుగవ విడత సాయం అందజేత కార్యక్రమం జరిగింది. మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ వర్రా చంద్రకళ, జడ్పీటీసీ సభ్యులు తిమ్మిశెట్టి బాలయ్య పాల్గొన్న సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల సిఫారసుల మేరకు అర్హుల ఎంపిక ప్రక్రియ కొనసాగిందని అందులో అవినీతి కూడా దాగి ఉండేదని విమర్శించారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రోత్సహిస్తోం దన్నారు. తమ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని చెప్పుకొనేందుకు గర్వపడుతున్నామన్నారు. మహిళల సాధికారతకు ఆసరా పథకం దోహదపడుతుందని గుర్తుచేశారు. రాష్ట్రంలోని పొదుపు సంఘాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఆయన కొనియాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా తన హయాంలోనే పలు అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ తిమ్మిశెట్టి బాలయ్య మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ఎంతగానో శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. అంతకుముందు పురపాలిక పరిధిలోని 498 సంఘాలకు రూ.4,15,91,790 అలాగే గ్రామీణ

-2లో

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం :ఎఇఆర్ఓ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం అని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ఓటర్ల ప్రధాన బాధ్యత అని అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తహశీల్దార్ బి.రామమోహన్ పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో అర్థవంతమైన భాగస్వామ్యాన్ని కల్పించడంతో పాటు సమాజాభివృద్ధికి ఓటు హక్కు దోహదం చేస్తుందన్నారు.ఓటర్లలో చైతన్యం కల్పించేందుకే కేంద్ర ఎన్నికల కమీషన్ ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. ఓటు హక్కు వినియోగించుకుంటామని ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఓటు వేయకుండా ప్రభుత్వాన్ని ప్రశ్నించే, విమర్శించే నైతిక హక్కు ఎవరికీ లేదన్నారు.ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్ కు,శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. కొత్తగా ఓటు హక్కు పొందిన వారికి ఓటరు కార్డు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు డి.అమరేశ్వరి, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు ఎ.శిద్దేశ్వర రావు, ఆర్ఐ రాజశేఖర్, రీసర్వే డిప్యూటీ తహశీల్దారు మానస, సర్వేయర్ సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్లు రుత్విక్, సుబ్బరాయుడు, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర- బద్వేల్ : సంక్రాంతి సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో ప్రారంభమైన క్రికెట్ పోటీలు బుధవారంతో ముగిశాయి. మన బద్వేల్ మన రితేష్ అన్న క్రికెట్ లీగ్‌లో బద్వేల్ రాయల్ బుల్లెట్ మరియు కాశీనాయన మండలం అనంవారిపల్లె చెందిన ఎన్టీఆర్ ఆర్మీ టీంలు ఫైనల్ మ్యాచ్ అడగా ఎన్టీఆర్ ఆర్మీ టీమ్ విజయం సాధించింది.అనంతరం బద్వేల్ యువనాయకులు నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి ఫస్ట్ ప్రైజ్ 100000 (ఒక లక్ష రూపాయలు) మరియు రెండవ ప్రైజ్ 50000 (యాభై వేల రూపాయలు), థర్డ్ ప్రైజ్ 25000 (ఇరవై వేల రూపాయలు) ట్రోఫీలు వారి చేతుల మీదుగా అందజేయడం జరిగిం ది. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసమే కాకుండా శారీరిక దారుఢ్యాన్ని ఇస్తుందన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది కళాశాల ఏవో సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

.. ఓటు వజ్రాయుధం

(మొదటి పేజీ తరువాయి) ఓటు హక్కును వినియోగిం చుకోవాలి. ప్రజాస్వామ్యంలో మన భవిష్యత్తును నిర్ణయించేది ఓటు. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కుల్లో ఓటు కూడా ఒకటి. ఓటు వినియోగంలో ప్రలోభాలకు, ఆవేశాలకు, కుల ప్రభావానికి గురికారాదు. బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు పునాది లాంటిది. ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరి చేత ఓటరుగా నమోదు అవుతామని ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చాలా ఏళ్లుగా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్స్ ను జిల్లా ఇన్చార్జి కలెక్టర్, ఆర్డిఓ ఘనంగా సన్మానించారు. ఓటరుగా కొత్తగా నమోదైన యువ ఓటర్లకు ఎపిక్ కార్డులు అందజేశారు. ఓటరు జాబితాకు కృషిచేసిన బిఎల్వోలు, సూపర్వైజర్లు, వీఆర్వోలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రేమంత్ కుమార్, ఎంఈఓ వెంకట శివారెడ్డి, సుధాకర్ రెడ్డి, సాయి కళాశాల యాజమాన్యం శ్రీనివాసరాజు, కళాశాల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

.. నాపై విమర్శలు

(మొదటి పేజీ తరువాయి) అనే వ్యక్తి బాకి ఉండటంతో గొడవ పడ్డ ఇరువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని గుర్తుచేశారు. పోలీస్‌స్టేషన్ ఆవరణంలో టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌రెడ్డి నాయకులతో, కార్యకర్తలతో ఆందోళన చేశారని, పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ధర్నా చేసిన టీడీపీ వారిపై కేసు బనాయించి అదుపులోకి తీసుకున్నారన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మీదేవి, కౌన్సిలర్లు పిట్టా బాలాజి, పాతకోట మునివంశీధర్ రెడ్డి, వై.కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళాభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే రవిరెడ్డి

విశాలాంధ్ర - చెన్నూరు : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుంది అన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి జరిగిందని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని పార్కు ఆవరణంలో ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన వైయస్సార్ ఆసరా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాల కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, ఇంత పెద్ద ఎత్తున మహిళలు స్పందన చూస్తుంటే రాబోయే ఎన్నికలలో కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి(చిన్న), చెన్నూరు టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, మండల రైతు సంఘం నాయకులు ఎర్రసాని మోహన్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సొంటం నారాయణరెడ్డి, సర్పం చులు చంద్ర యాదవ్, సుదర్శన్ రెడ్డి, కళ్యాణ్, చల్లా వెంకటసుబ్బారెడ్డి, ఎంపీటీసీ నాగిరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ అల్లి శ్రీరామమూర్తి, సచివాలయ కన్వీనర్ శ్రీనివాసరాజు, యువనాయకులు పిసికేశవరెడ్డి, బీసీ నాయకులు నిత్యపూజయ్య, వైసీపీ నాయకులు ఫైనాన్షియర్ పాతకుంట రమేష్ రెడ్డి, హరి, కమలాకర్ రెడ్డి, కార్యకర్తలు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

18ఏళ్లు నిండిన వారు ఓటు నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర -కమలాపురం : స్థానిక తహ సిల్దార్ కార్యాలయంలో ఎన్నికల సంబంధిత స్థానిక అధికారి నరేంద్ర ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ ఏర్పాట్లునిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా కమలాపురం నియోజకవర్గ ఎన్నికలప్రత్యేక అధికారి చంద్ర మోహన్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు తమ ఓటు నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపా రు. భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్స వం సందర్భంగా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఎన్నికల ప్రక్రియలో ఓటు వేయడానికి యువతను ప్రోత్స హించేందుకు ఓటర్ల దినోత్సవం జరుపుకుంటు న్నాం. ఇది యువతకు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్స హించడమే కాకుండా ఓటు హక్కు ప్రాథమిక హక్కు అనే అంశంగా దృష్టి సారిస్తుంది అని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి.సి ఎస్ ఆర్ ఎమ్ డిగ్రీ కళాశాల. పాలిటెక్నికల్ బాలయోగి గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినిలు ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరస్వతి, వలయ అధికారి సీఐ రామకృష్ణారెడ్డి డిప్యూటీ తహసిల్దార్ ఆర్ఐ వీఆర్ఓ కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రాభివృద్ధిలో జాతీయ సేవా సంస్థ పాత్ర కీలకం

విశాలాంధ్ర- వేంపల్లె: దేశ సమగ్రాభివృద్ధిలో జాతీయ సేవా సంస్థ పాత్ర కీలకమని ప్రిన్సిపల్ యోగాంజనేయులు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి మేరకు వేంపల్లి వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో వేంపల్లి పట్టణ సమీపంలోని మదీనాపురం కాలనీలో ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ లాంటి సామాజిక సేవలో పాలిభాగస్తులగుట పూర్వజన్మ సుకృతం అని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో నిగూఢమైన లోపాలను విద్యార్థుల మనసుకు సమాజ పరిస్థితులు అవగాహన కావడానికి ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. చరిత్ర శాఖ విభాగా అధిపతి బాలకొండ గంగాధర్ ఓటు యొక్క ప్రాధాన్యత ,విశిష్టత, నమోదు వంటి అంశాలపై గ్రామస్తులకు విద్యార్థుల కు అవగాహన కల్పించారు. మదీనాపురంలోని ఎంపియుపి పాఠశాల హెడ్ టీచర్ కరీ ముల్లా మాట్లాడుతూ ఇటు వంటి కార్యక్రమం మా పాఠ శాలలో ఏర్పాటు చేయడం మాకు ఎంతో ఆనందదాయకమన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి ఇటువంటి సేవ కార్యక్రమానికి మన కళాశాల ను ఎన్నుకోవడం పట్ల కేంద్ర రాష్ట్ర యూనివర్సిటీ అధికారులకు కృతజ్ఞత తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు వారం రోజులపాటు చేయవలసిన కార్యక్రమాల ప్రణాళికను విద్యార్థుల ను వివరించా రు. తదుపరి పరిశుభ్రత కార్యక్రమం, జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీ ఏర్పాటు చేసి మదినాపురం వీధుల వెంబడి ఓటు పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ అధ్యాపకులు షబీహ బేగం, లక్ష్మీ నరసింహ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర, విద్యార్థినీ విద్యార్థులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

... మహిళలకు లబ్ది

(మొదటి పేజీ తరువాయి) ప్రాంతాల్లోని 699 సంఘాలకు గాను రూ. 6,7 7,35,000 మెగా చెక్కులను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో మల్లు మోహన్‌రెడ్డి, పొన్నా శీనుతో పాటు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైసీపీ నాయ కులు, కార్యకర్త లు, సచివాల య ఉద్యోగులు, వాలంటీ ర్లు, మె ప్మా, వెలుగు అధికారు లు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీకి బీసీలు బుద్ధి చెప్పాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బీసీల ఓట్లతో గద్దెనెక్కి బీసీలను అణగదొక్కిన వైసిపి ప్రభుత్వానికి బీసీలు బుద్ధి చెప్పాలని కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. నగరంలోని 8వ డివిజన్ స్మార్ట్ హాల్ వద్ద గురువారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వ హించారు. చిరు వ్యాపారస్తులను కలిసి వారి సాధకబాధ కాల ను తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ బడుగు, బల హీన, వర్గాల సంక్షేమంపై ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం: తహసీల్దార్

విశాలాంధ్ర-గాలివీడు: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయుధమని ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత యువతీ యువకులపై ఉందని తాసీల్దార్ దైవాదీనం అన్నారు.గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.అనంతరం విద్యార్థులు ప్లకార్డులు చేతబట్టి బస్టాండ్ నుండి గేటు వరకు ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర, గ్రామాల అభివృద్ధి కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు ఓటును ఆయుధంగా వాడుకోవాలన్నారు. ఓటుహక్కుపై అవగాహన కల్పించేందుకు ఏటా జనవరి 25న ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ తిమ్మారెడ్డి,ఆర్.ఐ బాలాజీ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మృతులకు సంతాపం తెలిపిన సాయినాథ్ శర్మ

విశాలాంధ్ర-కమలాపురం : మండలం ఈడిగపల్లె గ్రామానికి చెందిన పుత్తా నారాయణరెడ్డి గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న టీడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి కాశీభట్ల సాయినాథ్ ఈడిగ పల్లెలోని వారి స్వగృహంలో గురువారం పుత్తా నారాయణరెడ్డి మృత దేహంపై పూల మాల వేసి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్త పరిచారు. అదే గ్రామానికి చెందిన మల్లెం మంచాలమ్మ గురువారం అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న సాయినాథ్ శర్మ మంచాలమ్మ మృతదేహంపై పూలమాలవేసి సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచి మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. మృతుల కుటుంబాలను ఓదార్చి సాయినాథ్ శర్మ ధైర్యం చెప్పారు.

మరోసారి జగన్‌ను సీఎంను చేద్దాం: ఎంపీపీ

విశాలాంధ్ర-పులివెందుల: ఆంధ్రప్రదేశ్‌ను అద్భుతంగా తీర్చిదిద్దిన జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామని వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని సంక్షేమ పథకాలు జగన్ చేపట్టారన్నారు. జగన్ సీఎం అయితే ఆంధ్రప్రదేశ్ మరెంతో అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. ఈ ఏడాది కూడా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆమె కోరారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందరికీ ఆమె ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.

70 మద్యం బాటిల్లు స్వాధీనం

విశాలాంధ్ర - వల్లూరు : వల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో అక్రమంగా మద్యం అమ్ముతున్న స్థావరాలపై మెరుపు దాడి చేసి 70 మద్యం బాటిల్ లో స్వాధీనం పరుచుకున్నట్లు ఎస్సై వెంకటరమణ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని వల్లూరు, సీతావారి పల్లె గ్రామంలో మొత్తం అక్రమ మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేసామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అక్రమంగా గుట్కా, గంజా యి, మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

ఎర్రచందనం దుంగలతో పాటు స్మగ్లర్ అరెస్ట్

విశాలాంధ్ర- రామాపురం: రాయచోటి రేంజర్ పరిధిలో రామాపురం మండలం గువ్వల చెరువు తూర్పు భాగంలోని కొత్తిమడుగు బీట్ పరిధిలో గురువారం ఎర్రచందనం దుంగను తీసుకుని వెళ్తున్న స్మగ్లర్ సొక్కు లింగం ను పట్టుకొని 20 కేజీలు విలువచేసే ఎర్రచందనం దొంగను స్వాధీనం చేసుకున్నట్లు. వంగిమల్ల సెక్షన్ ఆఫీసర్ ఎఫ్ ఎస్ ఓ జి. భరణి కుమార్ తెలిపారు. వివరాలకు వెళ్తే రామపురం మండలం గువ్వల చెరువు తూర్పు భాగంలోని కొత్తిమడుగు బీటులో రోజువారి డ్యూటీలో కుబింగ్ నిర్వహిస్తుండగా జీలో బావి ప్రదేశంలో సుమారు పదిమంది ఎర్రచందనం కూలీలు చెట్లను నరుకుతూ ఉండగా వారిని పట్టుకోవ దానికి ప్రయత్నించగా ఒక వ్యక్తి పట్టుబడి 9 మంది పరారైనట్లు ఆయన తెలిపారు అదుపులోకి తీసుకున్న వ్యక్తి తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా కు చెందిన సొక్కును అదుపులోకి తీసుకొని తన దగ్గర ఉన్న చందనం దొంగను గోడలని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఎర్రచం దనం దొంగ బరువు 20 కేజీలు విలువ రూ 9343 రూపాయలు విలువ చేస్తుందని ఆయన తెలిపారు. అదుపులోకి తీసుకున్న ఎర్రచందనం స్మగ్లర్ ను అరెస్ట్ చేసి అదే రోజు తిరుపతి రెడ్ శాండల్ కోర్టుకు తరలించినట్లు తెలిపారు ఈ దాడిలో ఎఫ్ బి ఓ ఎస్ మహబూబ్ బాషా. బేస్ క్యాంప్ సిబ్బందిరమణ. రెడ్డయ్య. గుర్రయ్య .శ్రీనివాసులు .నాగ శేషు. శ్రీను. కొండయ్య. రెడ్డయ్య. జయరాం పాల్గొన్నారు.

చలో పీలేరు కార్యక్రమం జయప్రదం చెయ్యండి

విశాలాంధ్ర- గాలివీడు: చలో పీలేరు కార్యక్రమం జయప్రదం చెయ్యాలని టీడీపీ నాయకులు రుద్రగోపి పిలుపునిచ్చారు. గురు వారం మండల కేంద్రంలోని గాలితమ్మ ఆలయ ప్రాంగణంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 27 వ తేదీన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పీలేరులో జరగబోవు 'రా కదలి రా' కార్యక్ర మానికి మండలం నుండి పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు ,కార్య కర్తలు పాల్గొని జయప్రదం చెయ్యవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కుమార్ రెడ్డి,సూరి,కార్యకర్తలు పాల్గొన్నారు.

తేనీటి విందుకు ఆహ్వానం

విశాలాంధ్ర - కమలాపురం : నగరానికి చెందిన కడప జిల్లా ఉత్తమ మ్యూజికల్ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత ముద్దం రాముడుకు శు క్రవారం రాజ్ భవనంలో జరిగేతేనీటి విందుకు ఆహ్వానం అందింది. గణతంత్ర దినోత్సవం పునస్కరించు కొని. సాయంత్రం విజయవాడలోని రాజ్ భవనంలో గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్. ఆధ్వర్యంలో జరిగేతేనీటి విందుకు ఆహ్వానం హాజరు కావాలని ఉత్తమ ఉపాధ్యాయుడు రాముడికి. రాజ్ భవన్ నుండి పిలుపు అందిందన్నారు ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడు రాముడు మాట్లాడుతూ. తనకు చాలా అరుదైన గౌరవం లభించిందని రాజ్ భవన్ కు వెళ్ళి గవర్నర్ అందించే తేనేటి విందులో స్వీకరిస్తానని తెలిపారు.

సురేష్‌బాబు, అంజాద్‌బాషాకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం మాసాపేటలో నివసించే ఎస్సీ ఎస్టి లకు ఇళ్లపట్టాలా కళ నేడు నెరవేరిన వైన మనీ 26 వ డివిజన్ కార్పొరేటర్ చిగురుపాటి నాగమణి డివిజన్ ఇంచార్జ్ చిగురు పాటి త్యాగరాజు లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 సంత్సరాలుగా మాసాపేట లో నివసించే ప్రజలకు ఇళ్లపేటలు లేక అనేక ప్రభుత్వాల చుట్టూ తిరిగి ఇక్క పట్టాలు రావు అనే తరుణంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలవడం ఈ రాష్ట్రనికి వైస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం మన కడప నగరానికి మేయర్ సురేష్ బాబు ,ఉప ముఖ్య మంత్రి అంజాద్ బాషా ,కడప ఎంపీ అవినాష్ రెడ్డి కావడం మా మాసాపేట పుర ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు. వారి ఆదేశాలమేరకు కడప ఎమ్మార్వో 560 ఇల్లుకు పైచిలుకు మూడు బృందాలను ద్వారా సర్వే నిర్వహించి రెఫ్ నెంబర్ ఎ/1305/ 2022, తేదీ: 23. 09.2023. ప్రకార ము జాండ్రల్ బాడీ ఆమోదం కొర కు నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ అంశాన్ని మేయర్ మరియు ఉప ముఖ్యమంత్రి చేర్చిస్తూ కడప నగరానికి వీరు చేసే సేవలు కొనియాడ దగినవాని మాసాపేట ప్రజలను ప్రశంసిస్తూవీరికి పట్టాలు ఇవ్వవలసిన భాద్యత మనదని జీఓ ఎంఎస్ నెంబర్ 225 ,60 ప్రకారము సర్వే నెం. 303/1 ,33 ,32 గల ఇళ్లకు పట్టాలు ఇవవల సిందిగా కడప ఎమ్మార్వో కు ఆదేశాలు జారీ చేస్తూ జాండ్రల్ బాడీ తీర్మానం చేయడం జరిగిందని అన్నారు మాసాపేట ప్రజల చిరకాల కోరిక నెరవేరుతుండడంతో మాసాపేట ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారని వారు తెలిపారు.

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యం

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని రాజంపేట నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయ కులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలి సుబ్బారెడ్డి అన్నారు. గురువారం తన కార్యాల యంలో విశాలాంధ్రతో మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన పీలేరులో జరిగే రా.. కదలి..రా అనే బహిరంగ సభలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమాను లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని కోరారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అధికారం లోకి రాగానే అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసింద న్నారు. ఇటువంటి తరణంలో రాష్ట్రం అభివృద్ధి చెందాలం టే చంద్ర బాబు నాయుడు తోనే సాధ్యం అవుతుం దన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాలన్నారు.

ఓటు మీ భద్రత, బాధ్యత, హక్కు

విశాలాంధ్ర -రాజంపేట : ఓటు మీ భద్రత, బాధ్యత, హక్కు అని విద్యార్థులనుద్దేశించి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు తెలియజేశారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా గురువారం వైష్ణవి డిగ్రీ కళాశాల నందు మొదటగా ఓటు నమోదు చేసుకున్న నూతన ఓటర్లకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృశ్య వీక్షణం ద్వారా విద్యార్థిని విద్యార్థులతో లైవ్ లో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వర నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు నమోదుతో మీ హక్కును సక్రమంగా వినియోగించుకుని, నిస్వార్థ సైనికుడిగా ప్రజాస్వామ్య పరిరక్షణ లో భాగస్వాములు కావాలని నూతన ఓటరుకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఓటు విలువను గుర్తిద్దాం.. సంక్షేమ సారథికి మద్దతు తెలుపుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవై ఎం భారతీయ జనతా యువమోర్చా నాయకులు పి.సూర్యచంద్ర, ఆంజనేయులు యువతీ యువకులు పాల్గొన్నారు.

బీసీలంతా ఏకమవుదాం

సైకో జగన్‌ను గద్దెదింపాలి- టిడిపితోనే బీసీల సంక్షేమం : భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీల ద్రోహి అని, వైకాపా పాలనలో బీసీలకు అన్యాయం జరిగిం దని బీసీ సంఘాల ప్రతినిధులు మండి పడ్డారు. స్థానిక తెదేపా కార్యాలయ ఆవరణం లో పార్టీ నియోజకవర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి సారథ్యంలో క్షేత్రస్థాయిలో బీసీల సమస్యలు గుర్తించి వారి నుంచే నాయకుల్ని వెలికితీసే కార్యక్రమంలో భాగంగా గురువారం జయహో బీసీ సమావేశం జరిగింది. సమావేశంలో బీసీ సంఘాల ప్రతినిధులు మేకల బాబు, కొండపల్లి ఉమాకాంత్, సుంకర నాగేశ్వరరావు, గురప్పయాదవ్, జనసేన పార్టీ మండల కన్వీనర్ జగదీష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, తెదేపా మండల కన్వీనర్ మాలేపాడు మోహన్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం ఆదరణ పథకం ద్వారా బీసీలకు 90శాతం సబ్సిడీతో పనిముట్లు అందజేయడం జరిగిందన్నారు. కార్పొరేషన్ల ద్వారా రూ.3500 కోట్లు ఖర్చు చేశారని గుర్తుకు తెచ్చారు. ఎన్నికల సమయంలో రూ.75వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా ఇచ్చా రా అని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం నిధులు లేని కార్పొరేషన్లు పెట్టి బీసీలను దగా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 34శాతం ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లను వైకాపా ప్రభుత్వం రాగానే 24శాతానికి తగ్గించిం దన్నారు. ఫలితంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 16వేల మంది బీసీలకు అవకాశం లేకుండా పోయిందన్నారు. బీసీలు బలహీనులు కాదని..బలవం తులన్నదే తెలుగుదేశం నినాదమని గుర్తుచేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి గమనిస్తే తెదేపా హయాంలోనే బీసీలకు సముచిత స్థానం దక్కిందన్నారు. సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను గద్దెదించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకునేందుకు బీసీలంతా ఏకం కావాలని వారు పిలుపునిచ్చారు.

తెదేపాను ఆదరించండి - భూపేష్ పిలుపు: జరుగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించడం ద్వారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు బీసీలు సహకరించాలని తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి వినతిచేశారు. బీసీలకు రక్షణ చట్టం పేరిట మేనిఫెస్టోలో ఇప్పటికే ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే బీసీలకు శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు అందుతాయన్నారు. బీసీ ఉపకులాలకు ప్రత్యేకనిధి ఏర్పాటు చేసి వారికే ఖర్చు చేసేలా యువనేత లోకేష్ ఇచ్చిన హామీని ఈ సందర్భంగా భూపేష్ గుర్తుచేశారు. జగన్ మాటలు కోటలు దాటే విధంగా ఉండగా చేతలు గడపదాటడం లేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని బీసీ సోదరులు ప్రజలకు వివరించాలన్నారు. విజన్ ఉన్న వ్యక్తి చంద్రబాబు హయాంలో హైదరాబాద్ లాంటి పట్టణం మహానగరం స్థాయికి చేరుకుం దని వివరించారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో రూ.5వేల వేతనానికి పను లు చేసే పరిస్థితి ఉండేదని తిరిగి వైసీపీ పాలనలో అదే దుస్థితి నెలకొందని భూపేష్ దుయ్యబట్టారు. వైఎస్ జగన్‌ది రివర్స్ పాలన అనేందుకు ఇదే నిదర్శనమన్నారు. తల్లి విజయమ్మను నమ్మలేని జగన్ ఆమెను పార్టీ గౌరవాధ్యక్ష పదవి నుండి తొలగించారని చెల్లి షర్మిలను గెంటేయడం, పినతండ్రి వివేకను అంతమొందించిన చరిత్ర ముఖ్యమంత్రిదేనని ఆరోపిం చారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో పసుపుజెండాను ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరు కలిసిరావాలని పిలుపునిచ్చారు.

సుంకేసులలో భవిష్యత్‌కు గ్యారెంటీ : మండలంలోని తిప్పలూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల టిసుంకేసుల గ్రామంలో గురువారం తెదేపా ఇన్ చార్జి భూపేష్‌రెడ్డి సారథ్యంలో బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో గ్రామానికి చెందిన పార్టీ శ్రేణులతో పాటు మండల పార్టీ పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, బాధ్యులు మేకల మోహన్‌రెడ్డి, ఎర్రగుంట్ల పట్టణ అధ్యక్షులు సంజీవ్‌రెడ్డి, జనసేన పార్టీ నాయ కులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామానికి చేరుకోగానే నాయకులకు డప్పు వాయిద్యాలు, పూలవర్షం కురిపిస్తూ ఘనస్వాగతం లభించింది.

ప్రభుత్వ ఆసుపత్రికి కుర్చీలు వితరణ

విశాలాంధ్ర-రాయచోటి: లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకోసం లయన్ మిక్కిలినేని ప్రసాద్ నాయుడు ఆర్థిక సౌజన్యంతో 10 కుర్చీలను అందజేయడం జరిగిందని మాజీ అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. అనంతరం ఆసుపత్రి సూపరిడెంట్ డా.డేవిడ్ సుకుమార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వాళ్ల సేవలు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో పలు రకాల సేవా కార్యక్రమాలు చేసినారని ఈరోజు కూడా ఆసుపత్రి కోసం 10 కుర్చీలను అందజేసినారని కుర్చీలు అందజేసినందుకు దాత లయన్ మిక్కిలినేని ప్రసాద్ నాయుడు, లయన్స్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను అని తెలిపారు. అనంతరం దాత లయన్ మిక్కిలినేని ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రికి నా వంతుగా 10 కుర్చీలను అందజేయడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.

అమరావతిపై కనికరం లేని సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రం కోసం, రాజధాని కోసం 33వేల ఎకరాలు తృణప్రాయంగా రైతులు త్యాగం చేస్తే, ముఖ్యమంత్రి మోసం చేశారని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. ఈ సందర్బంగా మన్సూర్ అక్బర్ మాట్లాడుతూ అన్నదాతల అమరావతి ఉద్యమం 1500 రోజులుగా నిర్వీరామంగా కొనసాగుతుందన్నారు. రాజధాని రైతులు, మహిళలు, రైతు కూలీలు, దళిత, బహుజన పేద బిడ్డలు ఏకమై మొక్కవోని దీక్షతో పోరాటం చేస్తుంటే, సహకరించి న్యాయం చేయాల్సిన ప్రభుత్వం పోలీసుల నిర్భంధాలు, లాఠీ తో కొట్టియ్యడం,దేహాలపై మోదుతున్న గయాలు, మహిళలను సైతం కొట్టడం చేశారన్నారు. ఉద్యమాన్ని ఎప్పటికప్పుడు భగ్నం చేయాలని చేయని ప్రయత్నం లేదన్నారు. ఇప్పటి వరకు 2600 మంది రైతులపై 600కు పైగా అక్రమ కేసులు మోపారన్నారు. నాలుగేళ్లు గా 250 మంది రైతులు గుండెలు పగిలి చనిపోయారు అని తెలిపారు. అయినా రైతులు వెనక్కి తగ్గకుండా పోరాటం చేస్తున్నారని స్పష్టం చేశారు. న్యాయస్థానం టు దేవస్థానం పాదయాత్రలో ఉద్యమ స్వారూపాన్ని పూర్తిగా మార్చేసిందన్నారు. అప్పటి వరకు రాజధాని పై అసత్యాలు చెపుతున్న ప్రభుత్వం ప్రయత్నాలను పాదయాత్రలో తిప్పి కొట్టారు. రాయలసీమలో రైతుల పాదయాత్ర ముగింపు సభల్లో రాయలసీమ వాసులు అధిక సంఖ్యలో రావటంతో స్పందన లభించిందన్నారు. రాష్ట్రం బాగుండాలంటే అమరావతి రాజధానిగా ఏర్పాడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు రూపన హుస్సేన్, గురు షరీఫ్, బాబయ్య, నజిర్ పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్య కోర్సులపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని 9 ,10 తరగతుల విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యుకేషనల్ లో భాగంగా ఇండస్ట్రియల్ ఫీల్డ్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పొద్దుటూరు నందు గల ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కాలేజీని సందర్శించారు.కంప్యూటర్ మరియు ఎలక్ట్రానిక్స్ కోర్సులను అభ్యసించడం ద్వారా భవిష్య త్తులో విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను కాలేజీ యాజమాన్యం అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాల హెడ్మాస్టర్ ఎం. రమాదేవి మాట్లాడుతూ ఒకేషనల్ టెక్నికల్ కోర్సెస్ ద్వారా విద్యార్థులకు ఉన్నత ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు త్వరగా లభిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో వృత్తి విద్య ఉపాధ్యాయులు జె.గురు మోహన్, ప్రమోద మరియు పాఠశాల ఉపాధ్యాయులు గోశెట్టి రామమోహన్, ఆవుల శ్రీనివాసులు, మూడే సురేంద్ర నాయక్ ఎ.మని ప్రకష్,విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో మేటిగా రాయచోటి పట్టణం

- మునుపెన్నడూ లేనివిధంగా సుందరీకరణ పనులు.: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అభివృద్ధిలో మేటిగా రాయచోటి పట్టణాన్ని నిలపడమే తమ ధ్యేయమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం రాయచోటి మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో రూ 50 లక్షలుతో నిర్మాణాలు పూర్తయిన సుందరీకరణ పనులును మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, కౌన్సిలర్లు, అధికారులు తో కలసి శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మునుపెన్నడూ లేనివిధంగా రాయచోటి పట్టణంలో అభివృద్ధి పనులతో పాటు సుందరీకరణ పనులు జరుగుచుండడం హర్షణీయ మన్నారు. రూ 2 కోట్లనిధులతో టవర్ క్లాక్, 6 సర్కిల్స్ సుందరీకరణ పనులు త్వరలో ప్రారంభం...: పట్టణ సుందరీ కరణలో భాగంగా రూ 2 కోట్ల తో టవర్ క్లాక్, 6 కూడళ్ల నిర్మాణాలను త్వరలో నిర్మాణపనులును ప్రారంభమవుతాయని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఎస్ ఎన్ కాలనీ వద్ద రూ.1.15 కోట్లతో టవర్ క్లాక్, అలాగే చిత్తూరు రహదారి మార్గం లోని సర్కిల్, నేతాజీ సర్కిల్, షాదీ ఖానా వద్ద ఉన్న అబ్దుల్ కలాం విగ్రహం వద్దనూ, మాసాపేట- వేంపల్లె సర్కిల్, దిబ్బలబడి సర్కిల్, ఎన్ జి ఓ కాలనీ సర్కిల్ లలో సుందరీకరణ పనులను చేపడుతున్నామన్నారు. పట్టణంలో నాలుగు వరుసల రహదారులు అభివృద్ధి చెందిన తరువాత చెన్నముక్కపల్లె రోడ్డు, అబ్బవరం క్రాస్ రోడ్డు, గుణ్ణికుంట్ల క్రాస్ రోడ్డు లను బాగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మిగిలిన కూడళ్లలో కూడా అభివృద్ధి పనులను చేపడతామన్నారు. సెంట్రల్ లైటింగ్ పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామ న్నారు.ఎస్ ఆర్ కళ్యాణ మండపం నుంచి అన్నమ య్య సర్కిల్ వరకు 7 కిమీ మేర నాలుగు వరుసల జాతీయ రహదారి మార్గం లో మున్సిపల్ పాలక వర్గం సహకారంతో ఎల్ ఈ డి లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేతులు శుభ్రంచేసుకునే నీటి ట్యాంక్ ను ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, జెడ్ పి టిసి వెంకటేశ్వర రెడ్డి, కొలిమి చాన్ బాష,జాకీర్, ఫయాజ్ అహమ్మద్, కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, ఆసీఫ్ అలీఖాన్, షబ్బీర్, గౌస్ ఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, రౌనక్,సుగవాసి శ్యామ్,జానం రవీంద్ర యాదవ్, రియాజ్,పల్లా రమేష్, మహేష్ రెడ్డి, బిసి సెల్ విజయభాస్కర్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, వైఎస్ ఆర్ సిపి పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్,జె సి ఎస్ కన్వీనర్ నవరంగ్ నిస్సార్,రియాజ్, మురికినాటి వెంకట్రామి రెడ్డి, అన్నా సలీం,భాస్కర్,నేలపాటి వెంకటేష్, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు అయ్యవారు రెడ్డి,ఆసీఫ్ అలీ ఖాన్,హాజరత్ ఖాదర్ వలీ, ముదిరాజ్ యువసేన జిల్లా అధ్యక్షుడు విక్కీ దేవేంద్ర, జావీద్,అమీర్, మున్సిపల్ డీఈ సుధాకర్ నాయక్, ఏఈ కృష్ణారెడ్డి, ఆర్ ఐ మల్లికార్జున పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ నిధులను వెంటనే విడుదల చెయ్యాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో ఆరోగ్యశ్రీ నిర్వీర్యమైందని, రాష్ట్ర వ్యాప్తంగా 1200 కోట్ల నిధులను పెండింగ్ లో ఉన్నాయని దీనివల్ల ప్రైవేటు ఆసుపత్రుల నిర్వహణ భారంగా మారిందని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా వైఎస్సార్ ప్రభుత్వం ఏనాడు ఆరోగ్యశ్రీ నిధులను సకాలంలో విడుదల చేయలేదనిచెప్పారు. కేవలం ప్రచారానికి మాత్రమే ఆరోగ్యశ్రీని వాడుకుంటూ గొప్పలు చెప్పుకుంటూ ఉన్నారే కానీ సామాన్య ప్రజలకు ఆరోగ్యశ్రీ ఉన్న ఒరిగిందంటూ ఏమీ లేదని ఆరోగ్యశ్రీ ఆరోగ్యశ్రీ సేవలు అందించడానికి ప్రైవేట్ హాస్పిటల్స్ కూడా ముందుకు రావడంలేదని దీనికి కారణం వైయస్సార్ ప్రభుత్వం అని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఆరోగ్యశ్రీ నిధులను వెంటనే విడుదల చేసి ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రజలకు ఆరోగ్య సేవలు పునరుద్ధరిం చేలా ప్రభు త్వం చర్యలు తీసుకో వాలని ఆరోగ్యశ్రీ నిధులు వెంటనే విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. ప్రతి ఆసుపత్రి దగ్గర ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తున్నామని బోర్డు పెట్టిన ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయమని ప్రభుత్వం నిధులను విడుదల చేసి ప్రైవేట్ ఆస్పత్రిలో ఉనికిని కాపాడాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో 22 డివిజన్ ఇంచార్జ పుట్టబోయిన శ్రీనివాసులు, విశ్వనాథ్, అనిల్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి : డిఈఓ

విశాలాంధ్ర-రాజంపేట: ఈనెల 28వ తేదీ నుంచి ఫిబ్రవరి ఒకటవ తారీఖు వరకు రాజంపేట పట్టణం లోని ఇన్ఫాంట్ జీసస్ హై స్కూల్ నందు స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అండర్-14 బాలికల 67 వ జాతీయస్థాయి కబడ్డీ పోటీలను విజయ వంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాం పురుషోత్తం, ఆర్ ఐ పి భానుమూర్తి రాజు తెలియ జేశారు. పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిం చేందుకు వారు గురువారం క్రీడా మైదానంతో పాటు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ జాతీయస్థాయి కబడ్డీ పోటీలు రాజంపేటలో జరగడం గర్వకారణమని తెలిపారు. గతంలో జాతీయస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించిన అనుభవంతో ఈ పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ పోటీలలో దేశవ్యాప్తంగా 27 యూనిట్లు, 324 మంది క్రీడాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు జడ్పీ బాలికల పాఠశాల ఇంటిగ్రేటెడ్ బిసి హాస్టల్, ఇన్ఫాంట్ జీసస్ హై స్కూల్ వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఉత్తర మరియు దక్షిణ భారత ఆహారాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. హెల్త్ క్యాంపు, శానిటేషన్ కమిటీలు ఏర్పాటు చేశామని.. వారి వారి కమిటీల బాధ్యతలను వారు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. జట్లతోపాటు విచ్చేసే అధికారులకు లాడ్జిలలో 40 గదులు ఏర్పాటు చేశా మని, ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సెక్రటరీ సురేష్ కుమార్ హాజరవుతారని అన్నారు. 27వ తేదీ సాయం త్రం రాజంపేట పట్టణంలో క్రీడాకారులతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి వై ఈ ఓ వరలక్ష్మి, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వసంత, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ధార్మిక పర్యటన కార్యక్రమంలో పాల్గొన్న యల్లటూరు

విశాలాంధ్ర-రాజంపేట : పట్టణంలోని పాత బస్టాండ్ కూడలి వద్ద జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానములో గురువారం శ్రీ శ్రీ శ్రీ ఈశ్వరీదేవి అనుజ్ఞ తో పూజ్యమఠాధిపతులు వీరశివ కుమార స్వాముల వారు విశ్వజన వితకర వీర గురుదేవులు దివ్య ప్రబోధనములను ప్రజలకు చేరువ చేయడానికి సంకల్పించబడి పర్యటనలో భాగంగా రాజంపేటకు విచ్చేసి శాంతి హెూమము, ధార్మిక కార్యక్రమాలు చేయు సందర్భంగా కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు గురువారం రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు వెళ్లి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్బంగా రాజంపేట మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ రాచకొండ లక్ష్మీప్రసన్నాచారి మరియు సభ్యులు యల్లటూరు శ్రీనివాస రాజుకు శాలువా కప్పి సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్ల ప్రభాకర్ ఆచారి, చందలూరు సుబ్బాచారి, లోకేష్ ఆచారి, దార్ల రమణాచారి, శివాచారి, రాజా ఆచారి, రాజంపేట జనసేన నాయకులు శింగంశెట్టి నరేంద్ర, పి.వి.ఆర్ కుమార్, నాసర్ ఖాన్, భీమినేని రమేష్, సురేష్, శెట్టం రవి,పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం లాంటిది

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఓటు వజ్రాయుధం లాంటిదని దీని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం స్థానిక కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవంను ఎన్. ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రామమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఓటుతోనే రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి సాధ్యమని ఓటు వజ్రా యుధం లాంటిదని తెలిపారు. ప్రజాస్వా మ్యానికి పునాది ఓటు అని నిజాయితీగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు సమావేశ అనంతరం మానవహా రాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

పాచికలపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర -కమలాపురం : మండలంలోని పాచికలపాడు గ్రామంలో స్థానిక నాయకులు వైఎస్ఆర్సిపి. ఎలక్షన్ ప్రచారంలో నిర్వహించారు. ఆ గ్రామంలోని ప్రతి ఇల్లుకు వెల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి వివరించి రాబోవు ఎలక్షన్స్ లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని జేసీఎస్ మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గంగవరం రామసుబ్బారెడ్డి రాష్ట్ర ఆర్టికల్చర్ సలహాదారు ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ చెన్నకేశ వరెడ్డి మాజీ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ రెడ్డిలు గ్రామ ప్రజలు కోరారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర-పులివెందుల: పెన్షనర్లకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఉప తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా సంఘం అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డివి కొండారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట పెన్షనర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 వ పి ఆర్ సి లోని అదనపు క్యాంటమ్,. పి ఆర్ సి, డిఆర్ బకాయిలు, మెడికల్ రీఎంబర్స్మెం ట్, హెల్త్ కార్డులకు సంబంధించిన సమస్యలను పరిష్కరిం చాల్సి ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పైన తెలిపిన సమస్యలను పరిష్కరించాల్సిందిగా వారు కోరారు వినతి పత్రం సమర్పించిన వారిలో పెన్షనర్ల సంఘం సభ్యులు హరిచంద్రా రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, ముని రెడ్డి, నారాయణరెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, శివరామిరెడ్డి, శేషయ్య, నీలకంఠారెడ్డి, సుబ్బరాయుడు, అశ్వర్థ నారాయణ రెడ్డి, రామ మోహన్ రెడ్డి, ప్రహ్లాద శాస్త్రి తదితరులు ఉన్నారు.

చదువులతోపాటు ఆరోగ్యం కూడా ముఖ్యమే: చైర్మన్

విశాలాంధ్ర-పులివెందుల: విద్యార్థులకు చదువులతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమేనని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. నేషనల్ బిల్డింగ్స్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ వారి ఆర్థిక సహకారంతో నేషనల్ డైరీ డెవలప్ మెంట్ బోర్డు, శ్రీజ మిల్క్ డైరీ వారి అధ్యర్యంలో కడప జిల్లా డీఈఓ రాఘవ రెడ్డి ప్రోత్సాహంతో ప్రాథమిక పాఠ శాల విధార్థులకు సంబంధించి జిల్లా లోని 11 పాఠశాలలకు బాదంపాలు పంపిణీ చేశారు. ఈ క్రమంలో పులివెందుల పట్టణం లోని అహోబిలా పురం, గవర్నమెంట్ సత్రం, పాల్ రెడ్డి మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలు,పెద్ద రంగా పురం ప్రాథమికొన్నత పాఠ శాలల విద్యార్థులకు పంపిణీ చేశారు. అందులో భాగంగా గురువారం అహోబిలాపురం ప్రాథమిక పాఠ శాల, గవర్నమెంట్ సత్రం విద్యార్థులకు పులివెందుల మున్సిపల్ చైర్మన్ వి.వరప్రసాద్, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కిషోర్, ఎమ్ ఈఓ - 2 రామానాయుడు,కాంప్లెక్స్ హెచ్ ఎమ్ శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో ఉచిత పాలు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడు తూ పిల్లలు చదువు తో పాటు ఆరోగ్యం, శారీ రకంగా అభివృద్ధి ముఖ్యం అని ఆశించే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆశ యాలకు అనుగుణంగా వీరు తమ వంతుగా ఈ కార్యక్రమం అమలు చేయడం సేవా గుణానికి తార్కణమన్నారు ఈ కార్యక్రమం లో కో ఆప్షన్ మెంబెర్ చంద్రమౌళి, నాయకులు దేనియల్ బాబు,ప ఉపాధ్యాయులు వెంకట్ నాథ్ రెడ్డి, శ్రీ నివాస రెడ్డి,, ఉష, సౌజన్య, శశికళ, ప్రమీల, శ్యామల, ఎమ్మార్సీ సిబ్బంది రాంమోహన్, సావిత్రి పాలొగొన్నారు.

రాయవరం ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఉషశ్రీ



విశాలాంధ్ర -సుండుపల్లి : మండల పరిధిలోని రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇమ్యూనిజషన్ జిల్లా అధికారి డాక్టర్ ఉషశ్రీ ఆసుపత్రిని కస్మికంగా తనిఖీలు నిర్వహించారు. రికార్డ్స్ పరిశీ లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇమ్మైజేషన్ క్రమం తప్పకుండా టీకాలను వేసే కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య కార్యకర్తలకు సిహెచ్ ఓలకు, ఆశలలకు వ్యాధినిరోధక టీకా పై అవగాహనా కల్పించారు. గర్భవతులకు12 వారాలలో నమోదు చేయించాలి. త్వరగా నమోదు చేయడం వలన హై రిస్క్ నమోదు చేయవచ్చునని. తద్వారా మాత శిశు మరణాలు జరగకుండా నిరోధించవచ్చు అని. చెప్పారు. ఈ కార్యక్రమలో రాయవరం డాక్టర్ శేఖర్ రెడ్డి, సిహెచ్ఓ నారాయణ ఎంపీహెచ్ ఈవో వీరనారాయణ హెచ్ ఈ సుగుణమ్మ సూపర్వైజర్ ఎల్లమ్మ ఫార్మసిస్ట్ నటేష్ ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వేంపల్లిలో ఇష్టానుసారంగా రోడ్లు విస్తరణ పనులు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లి లో రోడ్ల విస్తరణలో భాగంగా సక్రమమైన పద్ధతిలో రోడ్ల విస్తరణ జరగలేదంటూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ ఎండి షబ్బీర్ జిల్లా రైతు అధ్యక్షుడు అన్నారెడ్డి బాలస్వామి రెడ్డి మాట్లాడుతూ వేంపల్లిలో రోడ్లు విస్తరణ పనులు జరుగుతున్న విషయమే ఇందులో అడ్డరోడ్డు సర్కిల్ 90 అడుగులు మిగతా రోడ్ల విస్తరణ 72 అడుగులుగా విభజించారు కానీ అడ్డరోడ్డు సర్కిల్లో ప్రైవేటు వ్యక్తుల స్థలాలకు సంబంధించి 90 అడుగుల విస్తీర్ణ భాగంలో 45 అడుగులు తీసుకున్నారు అదే జడ్పిటిసి రూములు వరకు వచ్చేసరికి ఆ కొలతలు తీసుకోకపోగా నాలుగు రోడ్ల కూడలిలో సర్కిల్ ఏర్పాటు చేసి అందులో అధికార పార్టీ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం కోసం ఎక్కువగా స్థలాన్ని ఆక్రమించడం వల్ల మైనార్టీలు బీసీలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది ఒకపక్క మైనార్టీలు నాలుగు కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఎదురయింది అందులో ఒక్కరికి సంబంధించిన మూడు కోట్ల విలువ చేసే ఇల్లు పూర్తిగా కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది ఇప్పుడు అతని ఇల్లు కోల్పోయి పూర్తిగా నష్టపోవడం వల్ల అతని కుటుంబం రోడ్డు పడాల్సిన పరిస్థితి మరొక కుటుంబం వారు నాలుగు రూములు పూర్తిగా కోల్పోవడంతో వారి కుటుంబం మొత్తం పూర్తిగా తడిచిపెట్టుకుపోయే పరిస్థితి ఏర్పడింది ఎందుకంటే అతనికి ఆ ఇల్లే ఆసరా కానీ అతనికి పెళ్లి కావాల్సిన అమ్మాయి ఒకటి అబ్బాయి చదువుతుండడంతో అతనికి ఆ ఇల్లే దిక్కయింది ఇంతకుముందు ఏ ఆస్తి లేని అతనికి 25 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు మరో పక్క బీసీలకు సంబంధించిన రూములు మొత్తం కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది ఈ రోడ్ల విస్తరణ కోసం తీసుకున్న స్థలం 90 అడుగులు మిగతా చోట్ల 72 అడుగులు కానీ 90 అడుగుల స్థలం తీసుకున్నచోట విగ్రహాన్ని కోసమే దాదాపు 20 అడుగుల పైన విగ్రహ సముదానికే కేటాయిస్తే అక్కడ బస్సులు మల్లుకోవాలన్న ఆ సమయంలో మిగతా వాహనదారులు వెళ్లాలన్నా ట్రాఫిక్ సమస్య ఎంత ఉంటుందో ఒక్కసారి ఆలోచించండి వేంపల్లిలో ఆ రోడ్డు విస్తరణ పనులు సక్రమంగా జరిగియా అంటే అది లేదు ఒకచోట పనులు చేస్తారు ఇంకోచోట నిలిపిస్తారు ఇలా ఆర్భాటం తప్ప పనుల్లో పురోగతి లేదు అందువల్ల ట్రాఫిక్ సమస్యలు ప్రజలు తమ వీధులకు వెళ్లాలంటేనే పూర్తిగా ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడి ట్రాఫిక్కు సమస్య ఉంది ఈ సమస్యల వల్ల ప్రజలకు ట్రాఫిక్ సమస్యలతో పాటు నష్టమే కానీ లాభం లేదు ఇప్పటికైనా ట్రాఫిక్ సమస్య లేకుండా ఉండడానికి అక్కడ ట్రాఫిక్ హైలాండ్ మాత్రమే నిర్మించాలని ఎటువంటి విగ్రహాలకు అక్కడ చోటు లేదని నిజంగా మీరు అలాంటి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలనుకుంటే పులివెందుల టు రాయచోటి బైపాస్ రోడ్డు లో ఎక్కడైనా మీరు ఏర్పాటు చేసుకోండి ఇక్కడ ఎవరికీ అభ్యంతరం లేదు.మీ విస్తరణ పనులే సక్రమంగా లేవు అలాంటప్పుడు అడ్డరోడ్డులో సర్కిల్ ఎక్కువ స్థలం తీసుకొని విగ్రహాలు ఎలా ఏర్పాటు చేస్తారు అంటూ షబ్బీర్ నిలదీస్తున్నారు ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మేలుకొని ఒక పద్ధతి ప్రకారం పనులు చేస్తే వేంపల్లి ప్రజల ట్రాఫిక్ సమస్య గాని మిగతా వారికి ఎవరికీ ఎటువంటి ఆటంకం కలగకుండా పనులు చేస్తారని ఆశిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా మైనార్టీ కార్యదర్శి పూల బక్షు పి మోహన్ రెడ్డి పివి రమణ మండల ప్రధాన కార్యదర్శి మహబూబ్ షరీఫ్ శివయ్య అల్లాబక్ష్ అమానుల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంటేన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

ఘనంగా ట్రిబుల్ఐటీలో ఓటర్ల దనోత్సవం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం ఇడుపుల పాయ ట్రిబుల్ ఐటీ జాతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కుమారస్వామి గుప్తా మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఓటు హక్కు పై, ఓటరు విలువపై అవగాహన కలిగి ఉండడం చాలా అవసరమని తెలిపారు . మీకు ఓటు ఉన్నచో ఎలా సద్వినియోగం చేసుకోవాలి అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని మీ పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం ప్రతి ఒక్క విద్యావంతుని పాత్ర ఉందని తెలిపారు. 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని ఎవరైనా నమోదు చేసుకోకుంటే వారికి అవగాహన కల్పించి తప్పనిసరిగా నమోదు చేసుకునినట్లు వారి ఓటు హక్కును సరియైన దారిలో వినియోగించుకునేటట్లు చేయడం ప్రతి ఒక సేవా జాతీయ సేవా సమితి వాలంటీర్ పాత్ర ఎంతో ప్రాముఖ్యమని ఫైనాన్స్ అధికారి కోటేశ్వరి గారు తెలిపారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాంభూపాల్ రెడ్డి గారు, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ విశ్వనాథరెడ్డి, ఇందుమతి ,అనిల్ కుమార్ రెడ్డి మరియు అసోసియేట్ డీన్ ఆఫ్ అకాడమిక్ రాఘవ రెడ్డి గారు జాతీయ సేవా సమితి సమన్వయకర్త డాక్టర్ మధుసూదన్ పాల్గొన్నారు.

క్లస్టర్లు, బూత్ కన్వీనర్లు సమావేశం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ చంద్రబాబు నాయుడుకు ఓటు వేసి గెలిపిస్తారాని టిడిపి సీనియర్ నేతలు కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు, అలాం ఖాన్ పల్లి లక్ష్మీరెడ్డీ, పేర్కొన్నారు. కడప నగరంలోని రహమతియ ఫంక్షన్ హాల్లో టిడిపి నేతలు వి ఎస్ అమీర్ బాబు,అలాం ఖాన్ పల్లి లక్ష్మీరెడ్డీ,లు కలిసి కడప నియోజవర్గ క్లస్టర్లు, బూత్ లేవల్ డివిజన్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక్క చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం అన్నారు. అరచకమైన పరిపాలనను అంతం అందించా లంటే చంద్రబాబు నాయుడు సీఎం కావాలన్నారు. చంద్ర బాబు నాయుడు గెలిస్తే అమరావతి రాజధానిగా ఉంటుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన చంద్ర బాబు నాయుడు, నారా లోకేష్ ను గెలిపించుకుంటారని ప్రజలు తెలుపుతున్నరన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు మరియు ప్రముఖ న్యాయవాది లింగాల శంకర్ రెడ్డి, 12 వ డివిజన్ సీనియర్ నాయకులు మజ్జరి జయరాం, ప్రముఖ పారిశ్రామిక వేత్త మరియు మాజీ కార్పొరేటర్ జాకీర్ ,టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు జింక శీను, పాలకొండ గుడి మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, పల్లె సుధాకర్ రెడ్డి, 6 వ డివిజన్ సీనియర్ నాయకులు మామిళ్ళ శివ, ఇప్పర్ల నాగేంద్ర నాయుడు, శేషయ్య నాయుడు,39 వ డివిజన్ సీనియర్ నాయకులు ఇలియాస్, గంగిరెడ్డి, సయ్యద్ వల్లి, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, మహిళా నాయకురాలు 19 వ డివిజన్ ఇంచార్జ్ రామలక్ష్మమ్మ, బీదోళ్ళ స్వర్ణలత, తాటగిరి నిర్మల, స్వర్ణలత, పాల్గొన్నారు.

ఓటర్ల దినోత్సవంపై ర్యాలీ

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో గురువారం ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని స్థానిక విద్యాధరి విద్యాసంస్థల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక ఆర్డీవో కార్యాలయం నందు ఆర్డీవో వెంకటేసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల సీఈవో భానుప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హత కలిగిన వాంరదరికీ ప్రభుత్వం ఓటు హక్కు కల్పిస్తోందన్నారు. కావున అర్హత కలిగిన వారందరూ ఓటు నమోదు చేసుకుని ఓటును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఇసుక రీచ్ ను అడ్డుకున్న స్థానికులు

విశాలాంధ్ర -వీరబల్లి : అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం రాగిమానిదిన్నేపల్లె వద్ద ఉద్రిక్తత నెలకొంది. రాగిమానిదిన్నేపల్లె సమీపంలోని మాండవ్యనది లో నుండి ఇసుకను తరలించేందుకు ప్రతిమ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు జెసిబీ తో మాండవ్య నదిలోకి రహదారి ఏర్పాటు చేస్తుండగా చుట్టుపక్కల రైతులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. మా ప్రాంతం నుండి ఇసుక ను తరలించొద్దు అంటూ రైతులు ఆందోళన కు దిగారు. విషయం తెలుసుకున్న గ్రామ వైసిపి సర్పంచ్ నాగిరెడ్డి, టిడిపి మండల సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ అమర్నాథ్ రెడ్డి లు రైతులకు మద్దతుగా నిలిచారు. వీరబల్లి ఎస్ఐ చంద్రమోహన్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ఆరా తీశారు. ఇసుక ను జగనన్న కాలనీకి తరలిస్తున్నామని, తమకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయంటూ ప్రతిమ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఏది ఏమైనా ఇక్కడనుండి ఇసుక ను తరలించొద్దంటూ రైతులు పట్టుబడ్డడంతో కంపెనీ ప్రతినిధులు అక్కడ నుండి మెల్లిగా హుడాయించారు. మాండవ్య నది పొడవునా నదికి ఇరువైపులా తమ భూములు ఉన్నాయని నది నుండి ఇసుక ను అక్రమంగా రవాణా చేస్తే నీటిమట్టం తగ్గుతుందని దీంతో తమకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు వాపోతున్నారు.

అనాథ పిల్లలకు కేటాయించిన స్థలాన్ని కాపాడండి

భూభక్షదార్లపై చర్యలు తీసుకోవాలి..బహుజన సేన,సిపిఐ నేతల డిమాండ్

విశాలాంధ్ర-మదనపల్లి : ఈ దేశంలో అందరూ పౌరులకు సమానంగా హక్కులు ఉన్నట్టే.. నిరాదరణకు, తల్లిదండ్రులు లేని పిల్లలకు కూడా అలాంటి సమాన హక్కులతో పాటు ప్రత్యేక హక్కులు కూడా ఉన్నాయని... ఈ విషయం ప్రతి ఒక్క అధికారి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు చందు తెలియజేశారు.అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం బి కే పల్లి లో సర్వేనెంబర్ 548, 540... ప్రభుత్వ భూమిలో అనాథ పిల్లల కోసం.. సీఎం పేషీ నుంచి వచ్చిన లెటర్ ఆధారంగా సర్వే చేసి. స్కెచ్ వేసి...కేటాయింపు జరుగుతుండగా.దౌర్జన్యంగా మదన పల్లి రాజకీయ అండదండలతో.. ఈ స్థలాన్ని కూడా కబ్జా చేయ డానికి... అక్కడ ఉన్న సిమెంట్ పలకలు పగలగొట్టి. రౌడీముఖలు బెదిరింపులకు గురి చేస్తున్నారు... ప్రభుత్వం వెంటనే స్పందించి అనాథ పిల్లలకు కేటాయించిన స్థలాన్ని వారికి అందేలా చర్యలు తీసుకోవాలని ఈరోజు.. అనాథ పిల్లలతో... నిరసన కార్య క్రమం నిర్వహించారు. నిరసన కార్యక్రమంలో చైతన్య సర్వీస్ సొసైటీ వారు అందరూ.. నిరాదరణకు గురైన పిల్లలు అందరూ పాల్గొన్నారు మదనపల్లెలో బీకేపల్లిలో రౌడీయిజం పెరిగిపోయిందన్నారు. రా రాజకీయ నాయకుల పెద్ద పెద్ద పేర్లు చెప్పి దౌర్జన్యం చేసి... చివరకు అనాథ బిడ్డల స్థలాలను కూడా కబ్జా చేస్తున్నారని వీరు ఆవేదన చెందారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నేత మురళి... బహుజన రాష్ట్ర నాయకుడు కొండపల్లి ఆనంద్ లు మాట్లాడుతూ మదనపల్లిలో కోట్లు విలువ చేసే భూమి పెత్తందారులు కొట్టేస్తున్న... హైవే ఇరువైపుల భూమిని కబ్జా చేస్తున్న...పెద్దపెద్ద నాయకులను ఏమీ మాట్లాడని అధికారులు ఒక చిన్న పేదవాడు ఒక కుంట స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి ప్రయత్నం చేస్తే 100 రూల్స్ అధికారులు వచ్చి మాట్లాడి ఆ పేదవాడిని అడ్డుకుంటారని... అన్ని రూల్స్ పేదవాళ్లకే వర్తిస్తాయని... బికేపల్లిలో భూమాఫియాదార్లు పేట్రేగిపోతున్నారని వీరు ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమం జరుగుతుండగా.. మదనపల్లి తాసిల్దార్ వచ్చి వివరాలు తెలుసుకుని... నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులతో మాట్లాడి.. జరిగిన విషయం చర్చించి వెంటనే రెవెన్యూ అధికారులను సంఘటన స్థలానికి పంపించి విచారణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో కోన భాస్కర్ ఏఐటీయూసీ తిరుమలప్ప, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకుడు మాధవ్, శివారెడ్డి, బహుజనసేన నాయకులు ఆటో యూనియన్ నాయకులు రాఘవేంద్ర యాదవ్, గురు, సయ్యద్, చెన్నారెడ్డి, నజీర్ గంగాధర్, నవీన్ నాయక్ మహేష్ తదితరులతో పాటు... చైతన్య సర్వీస్ సొసైటీ బృందం పాల్గొన్నారు.

పీలేరు మండలంలో వైసీపీకి భారీషాక్

వైసీపీ నుండి టీడీపీలోకి 60కుటుంబాలు చేరిక

కండువాలు కప్పి ఆహ్వానించిన టీడీపీ జాతీయనేత నల్లారి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో వైసీపీకి భారీ షాక్ తగిలింది. నియోజకవర్గంలో వైసిపి నుండి భారీగా వరుస వలసలు మొదలయ్యాయి. కలికిరి మం డలం నగరిపల్లె తన స్వగ్ర హంలో పీలేరు మండలం వేపుల బైలు గ్రామం నుండి 60 కుటుంబాలు టీడీపీలో చేరడంతో,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి టీడీపీలోకి ఆహ్వానించి అందరికి కండువాలు కప్పారు.కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వరుస వలసలతో టీడీపీలోకి రావడంతో వైసిపి నాయకుల వెన్నులో వణుకు పుట్టిందన్నారు. రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ఉన్నారని, ఇక వైసిపి ప్రభుత్వానికి ఆఖరి ఎన్నికలు ఇవేనన్నారు.పీలేరు నియోజకవర్గంలో నల్లారి కుటుంబం చేసిన అభివృద్ధి,మౌలిక సదు. పాయాలు చూసి ఓట్లు వేసి గెలిపించాని అన్నారు. జరగబోయే ఎన్నికలలో తమను ఆదరించి గెలిపించాలని కోరారు అందరూ ధైర్యంగా ఉండాలని అందరికి అండగా ఉంటామని తెలిపారు.

రా కదలిరా.... చంద్రబాబు భారీ సభకు ఆహ్వానం

విశాలాంధ్ర-పీలేరు: రేపు జరగబోయే పీలేరులో రా.... కదిలి.... రా చంద్రబాబు భారీ బహి రంగ సభకు కె.వి పల్లి మండలంలో రాజంపేట పార్లమెంటరీ టీడీపీ నియోజకవర్గ కార్యవర్గ కార్యదర్శి టీడీపీ యువ నాయకులు,కుప్పండ్డి ఆధ్వర్యంలో కెవిపల్లి గ్రామం లక్ష్మీరెడ్డిగారిపల్లిలోఇంటింటికి తిరుగుతు వారితో కలసి ప్రత్యేక ఆహ్వానాన్ని పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరులో జరగనున్న ఈ భారీ బహిరంగ సభకు పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కెవి. పల్లి మండ లంలోని అన్ని గ్రామాల నుండి భారీ జన సమీకరణ చేకూరుస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని గ్రామాలలో ప్రతి ఇంటికి తిరుగుతూ భారీ సభకు ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. టిడిపి-జనసేన తొలి మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యపరిచి త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో పీలేరు నియోజకవర్గంలో పీలేరు ఎమ్మెల్యేగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయుటకు రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ కార్తరుపున రాష్ట్రమంతట పర్యటించి టిడిపి అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రా కదలిరా కార్యక్రమంలో కుప్పం రవిచంద్రా రెడ్డి తో పాటు టీడీపీ నాయకులు రెడ్డెప్ప రెడ్డి, కెవిపల్లి మండల మైనారిటీ అధ్యక్షులు రెడ్డి బాషా, బూత్ కన్వీనర్ హరిఫులా,, కుప్పం రవిచంద్రా రెడ్డి యూత్,టీడీపీ యువ నాయకులు పాల్గొన్నారు.

మీట్స్‌లో జాతీయస్థాయి సెమినార్

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లి సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికిషన్ ఇంజనీరింగ్ విభాగము వారు మూడోరోజుల పాటు జాతీయ స్థాయిలో సెమినార్‌ను ఏర్పాటు చేశారు. రీసెంట్ ట్రెండ్స్ అండ్ ఛాలెంజస్ ఇన్ వి.ఎల్.ఎస్.ఐ సర్క్యూట్ డివైసెస్ అండ్ ఆర్కిటెక్చర్ పై ఈ వర్క్షాప్ ను నిర్వహిం చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ నూర్ మహమ్మద్ ఎస్.కె, అసోసియేట్ ప్రొఫెసర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్, తయారీ కాంచీపురం పాల్గొన్నారు. కార్యక్రమం ఆయన మాట్లాడుతూ సెమీకండక్టర్ సెక్టార్ కోసం వి.ఎల్.ఎస్.ఐ సర్క్యూట్‌లు, పరికరాలు,ఆర్కిటెక్చర్‌ల ప్రాముఖ్యతను గుర్తించడా నికి ఒక ఎక్స్‌పోజర్‌ను అందించే లక్ష్యంతో ఈ సెమినార్ ను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఆధునిక యుగంలో తక్కువ పవర్ విఎల్ఎస్ఐ సర్క్యూట్‌ల ప్రాముఖ్యతను, సర్క్యూట్ లలో డైనమిక్ పవర్, స్టాటిక్ పవర్ డిస్సిపేషన్‌ల కీలక సవాళ్లను ఇందులో వివరించామన్నారు. ప్రస్తుతం వి.ఎల్.ఎస్.ఐ పై అనేక పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. మైక్రోచిప్ లేదా ఐ సి అని కూడా పిలువబడే ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ అనేది ట్రాన్సిస్టర్‌లు , రెసిస్టర్‌లు, కెపాసిటర్‌లు వంటి బహుళ ఇంటర్‌కనెక్టడ్ ఎలక్ట్రానిక్ భాగాలతో రూపొందించబడిన చిన్న ఎలక్ట్రానిక్ పరికరం అని, ఈ భాగాలు సెమీకండక్టర్ పదార్థం యొక్క చిన్న ముక్కపై చెక్కబడి ఉంటాయన్నారు. వీటిపై అవగహన పెంచుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్, పాల్గొన్నారు.

కానిస్టేబుల్ పనితీరుకు ప్రశంసలు

విశాలాంధ్ర-రామసముద్రం : చేసిన పనికి గుర్తింపుగా ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రశంసా పత్రం అందజేయనున్నట్లు రామసముద్రం ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో కోర్టు కానిస్టేబుల్ గా పనిచేస్తున్న రుద్రకు అన్నమయ్య జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం శుక్రవారం 26 గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. కోర్టు విధులలో నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేందుకు అన్ని విధాల న్యాయస్థానానికి సహకారాము అందించినందుకు ప్రశంసా పత్రం అందుకోనున్నాడు కానిస్టేబుల్ రుద్రను మదనపల్లి డిఎస్పీ కేశప్ప రూరల్ సీఐ శివాంజనేయులు ఎస్ఐ చంద్రశేఖర్ సహచరసిబ్బంది అభినందించారు.

అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-రామసముద్రం: గణతంత్ర దినోత్సవం పురస్కరించు కొని శుక్రవారం 26వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని మండల మాల మహానాడు అధ్యక్షుడు అంబరీష్ డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ మండలం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల్లో ప్రైవేటు కార్యాలయాలు పాఠశాలల్లో అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని కోరారు.

టీడీపీ సభను విజయవంతం చేయండి : మాజీ ఎంపిటీసి ఎజాజ్ అహ్మద్

విశాలాంధ్ర-గుర్రంకొండ: జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 27నా శనివారం పీలేరులో జరిగేభారీ బహిరంగ సభకు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు విచ్చేయుచున్నారు సందర్భంగా మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్ మాజీ ఎంపీటీసీ ఎజాజ్ అహ్మద్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు అలాగే రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం టీడీపీ నాయకులు కార్యకర్తలు మైనారిటీ బీసీ విభాగం,రాష్ట్ర,పార్లమెంట్, నియోజకవర్గం,మండలం, గ్రామ కమిటీలు, అనుబంధకమిటీలు, నందమూరి వంశ అభిమానులు, పవన్ కళ్యాణ్ అభిమానులు అందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

జిల్లెళ్ళ మందలో నాటు సారా ధ్వంసం

విశాలాంధ్ర-పీలేరు: జిల్లెళ్ళ మంద ఆటవిక ప్రాంతంలో నాటు సారాను ధ్వంసం చేసినట్లు పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలోని కె .వి . పల్లి మండలం లో. పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ.బి.శ్యాం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాటలాడుతు జిలెళ్ళమంద తండా కు తూర్పు దిశలో 3 కి. మీ దూరం లోని అటవీ ప్రాంతంలో దాడులు నిర్వహించి 750 లీటర్ల ఊటని, 12 లీటర్ల నాటు సారానీ ధ్వంసం చేయడం అయినదని తెలిపారు. అలాగే 40 కిలోల బెల్లం ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని కేసు నమోదు చేయడం కూడ జరిగిందని తెలిపారు. ఈ దాడిలో సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ నరసయ్య, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కబడ్డి క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేసిన ఏఎంసి డైరెక్టర్ మునీర్

విశాలాంధ్ర-పీలేరు: నియోజకవర్గం స్థాయిలో 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగింది. అందులో పీలేరు కు చెందిన కబడ్డి జట్టు మంచి ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయికి ఎంపికయింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మైనారిటీ యూత్ ప్రెసిడెంట్, పీలేరు ఏఎంసి డైరెక్టర్ మునీర్ తన సొంత నిధులతో కబడ్డి జట్టుకు కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చి ప్రపంచ స్థాయి క్రీడా కారులుగా తీర్చిదిద్దాలని సంకల్పంతో 'ఆడుదాంబిఆంధ్రా' పేరుతో క్రీడా సంబరాలకు శ్రీకా రం చుట్టారని అన్నారు.విద్యార్థులు ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మన ఊరికి, మన తల్లిదండ్రులకు,అలాగే యువతను, క్రీడలను ప్రోత్సహిస్తున్న ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి మంచిపేరు తీసుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మురళి మోహన్ రెడ్డి , సచివాలయం సెక్రెటరీ సంయుక్త, వార్డ్ మెంబర్ ఆబీద్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఉబేదుల్ల, సాయి, అక్రం, సయ్యద్ బాషా, క్రీడాకారులు పాల్గొన్నారు.

టీడీపీ పీలేరు బహిరంగ సభను విజయవంతం చేయండి

రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్

విశాలాంధ్ర-మదనపల్లి : జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 27 తేది,శనివారం ఉదయం 10:00 గంటలకు రాజంపేట పార్లమెంట్ పీలేరు నియోజకవర్గంలో రా! కదలిరా.. భారీ బహిరంగ సభకు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు విచ్చేయుచున్నారు. కావున రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం టీడీపీ నాయకులు కార్యకర్తలు, బీసీ విభాగం,రాష్ట్ర,పార్లమెంట్, నియోజకవర్గం,మండలం, గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీలు, నందమూరి వంశ అభిమానులు, పవన్ కళ్యాణ్ అభిమానులు అందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అయూబ్ బాషా,పార్లమెంట్ బిసి సెల్ అధికార ప్రతినిధి సదాశివ, వెంకటరమణారెడ్డి, సోముశేకర్, శివారెడ్డి,దాదంవారిపల్లి సర్పంచ్ డి ఆర్ వెంకటరమణ,మాజీ ఎంపీపీ తిమ్మరాయుడు, కేసీ రామచంద్ర, మునింద్ర,దామోదర్ రెడ్డి, తెట్టు ఉపసర్పంచ్ భాస్కర్, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

దేశ యువత భవిష్యత్తుకు మోడీ సంక్షేమం పథకాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ నూతన ఓటర్లతో వర్చువల్ సమావేశంలో భాగంగా బీజేవైఎం రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు బీజేవైఎం కడప జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ ఆధ్వర్యంలో కడప నగరంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల నందు మోడీ గారి వర్చువల్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశ యువత భవిష్యత్తు కోసం మోడీ చేపట్టిన కార్యక్రమాలు, ప్రతి సంవత్సరం ప్రతి రాష్ట్రంలో కొత్త ఐఐటి, ఐఐఎంలు ప్రారంభిస్తున్నారు. దేశంలో ప్రతిరోజు రోజుకు రెండు కళాశాలలు ప్రారంభమవుతున్నాయి. ప్రతివారం దేశంలో ఒక యూనివర్సిటీ ప్రారంభిస్తున్నారు. గడిచిన 9ఏళ్లలో పీఎం కౌశల్ వికాస్ పిఎంకె ఎస్ వై పథకంలో దేశంలోని 1.37 కోట్ల మంది యువతకు ఉచితంగా నైపుణ్య శిక్షణ ఇచ్చారు. దేశంలోనే మొదటిసారి ఫోరెన్సిక్ యూనివర్సిటీస్, రైల్ ట్రాన్స్పోర్ట్ యూనివర్సిటీలు ఏర్పాటు చేశారు. ఖేలో ఇండియా పథకం ద్వారా 8750 కోట్ల నిధులతో దేశంలోని 1000 అకామీడీల నుంచి 23వేల మంది అథ్లెట్లు సమగ్ర శిక్షణ పొంది ప్రపంచవ్యాప్తంగా వివిధ క్రీడలో పాల్గొని విజయం సాధిస్తున్నారు. అటల్ టిక్కరింగ్ ల్యాబ్స్ మరియు ఇంక్యుబేషన్ కేంద్రాల ఏర్పాటు దేశంలో 2900 స్టార్టప్ వల్ల 32 వేల మందికి నూతన ఉద్యోగాలు ఏర్పడేందుకు ఉపయోగపడ్డాయి. అగ్నిపథ్ పథకం ద్వారా దేశవ్యాప్తంగా భారీ సంఖ్యలో యువత త్రివిధ దళాలలో చేరేందుకు అవకాశం కల్పించారు. ఆత్మ నిర్భర భారత్ రోజ్ ఘర్ యోజన పథకంలో దేశవ్యాప్తంగా 10 లక్షల మంది యువత ఉద్యోగ అవకాశాలు పొందారు. యువత కోసం కర్మయోగి సివిల్ సర్వీసెస్ శిక్షణ కార్యక్రమంలో 440 కోర్సులు ప్రవేశపెట్టారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 17 వైద్య కళాశాలలు మంజూరు చేసింది. స్టార్టప్ ఇండియా కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా1810 ఒరేయ్ స్టార్టప్ ఏర్పాటుకు మోడీ గారి ప్రభుత్వం సహకారం అందించింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడప జిల్లా ఇంచార్జ్ మాధవ్ లోకేష్, బీజేపీ కడప అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు బత్తల పవన్ కుమార్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బి వి. సురేంద్ర,బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొనడం జరిగింది.

మహిళల జీవితాలలో వెలుగులు నింపాలన్నదే సీఎం జగన్ ధ్యేయం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: వైఎస్ఆర్ ఆసరా పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు వరం అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లె మండలంలో జరిగిన వైఎస్ఆర్ ఆసరా సదస్సులో ముఖ్య అతిథిగా శ్రీకాంత్ రెడ్డిపాల్గొన్నారు. తొలుత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూజగనన్న పాదయాత్రలో అక్కచెల్లెమ్మల కు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారన్నారు. ఎన్నికల సమయానికున్న డ్వాక్రా రుణాలను నాలుగువిడతలుగా మాఫీ చేస్తామని చెప్పి నేటితో సంపూర్ణంగా ఆ హామీని నెరవేర్చారన్నారు. లక్కిరెడ్డిపల్లె మండలంలో వైఎస్ఆర్ నాల్గవ విడత క్రింద 436 సంఘాలకు రూ 3.07 కోట్లు లబ్ది చేకూరిందన్నారు. వేల కోట్ల రూపాయలను నేరుగా ప్రజల ఖాతాలలో జగన్ ప్రభుత్వం జమ చేయడం చరిత్రాత్మకమన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ ,108,104 ,ఫీజు రీయంబర్స్ మెంట్ తదితర ఎన్నో పథకాలు ను పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. నాలుగన్నరేళ్ల కాలంలోనే సీఎం జగన్ సచివాలయ వ్యవస్థ, వాలంటీరీ వ్యవస్థ, అమ్మఒడి, చేయూత, ఆసరా విద్యాదీవెన, వసతి దీవెన తదితర పథకాలును అమలు చేశారన్నారు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంబాబత్తిన రెడ్డయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ కర్నపు విశ్వనాథ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్,ఉప మండల అధ్యక్షులు సమరసింహారెడ్డి, రైతు నాగలక్షు మ్మ, వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేంద్రారెడ్డి, వ్యవసాయ శాఖ జిల్లా సలహా మండలి సభ్యులు రవీరాజు,, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహ రెడ్డి,సర్పంచ్ లు వెంకట నారాయణ రెడ్డి, రమణయ్య, సిద్దక నాగిరెడ్డి, వెంకట్రమన,జనార్ధన్ రెడ్డి, గడ్డం ప్రభాకర్ రెడ్డి,ఎంపీటీసీలు దస్తగిరి, జగన్ మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ,శంకర్ నాయుడు, ఉప సర్పంచ్ లు రాజారెడ్డి, సంజీవ రెడ్డి, రాజ బాబు,మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, కొండ ప్రసాద్ రెడ్డి,దేవేంద్ర రెడ్డి, దుర్గయ్య, వాటర్ షెడ్ చైర్మన్ లు నాగముని, సుబ్బరాజు, ధర్మ రెడ్డి, మల్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు అహమ్మద్ బాషా,వైఎస్సార్సీపీ మండల యూత్ అధ్యక్షులు అంబాబత్తిన రమేష్, మైనార్టీ నాయకులు చాన్ భాష, జాకీర్, అబ్దుల్ నబీ, బాబ్జాన్,వార్డు మెంబర్లు సైమన్, బస్సయ్య,ఖాజా, వైయస్సార్సీపి నాయకులు శిద్దారెడ్డి,మల్ రెడ్డి, ఢిల్లీ విశ్వనాథరెడ్డి, లక్ష్మిరెడ్డి, రవి ఆచారి,గురుమూర్తి, నారద,సుబ్బరాయుడు, సుబ్బయ్య,పురుషోత్తం, మట్లి రెడ్డెయ్య, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దుష్టపాలనకు చరమగీతం

(మొదటి పేజీ తరువాయి) పీలేరులో జరిగే రా.. కదలి రా అనే కార్యక్రమానికి టిడిపి అభిమానులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయిందని, హైదరాబాద్ వెలిగిపోతుంటే అమరావతి వెలవెలపోతుందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందన్నారు. సైకో పాలనను అంతమొందించడానికి చరమగీతం పాడాలన్నారు. అసమర్ధుడి పాలనలో రాష్ట్రం కొంతవరకు నష్టపోతుందని, కానీ దుర్మార్గుడు పాలకుడైతే రాష్ట్రం కోలు కోలేని విధంగా దెబ్బతింటుందని విమర్శించారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిస్థితి అందుకు నిదర్శనమన్నారు. ఈ ఐదు సంవత్సరాల జగన్ పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేసి వ్యవస్థను నాశనం చేశారన్నారు. ఈ రాష్ట్రంలో పెన్షన్ వ్యవస్థను ప్రారంభించింది స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని 200 పెన్షన్లు 2,000 కు పెంచిందితన ప్రభుత్వ హయాములోనే అన్నారు. తెలుగుజాతి గ్లోబల్ నాయకులుగా ఎదిగేందుకు టిడిపి తోడ్పడిందని, తెలుగు ప్రజలు ప్రపంచ రాజకీయాల్లో రాణించే పరిస్థితి వస్తుందని చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో వ్యవసాయ శాఖను మూసివేసారని, ధాన్యం రైతులు దగాపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుల్లో రాష్ట్ర రైతులు అగ్రస్థానంలో ఉన్నారని, కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఏపీ రెండో స్థానంలో ఉందని విచారం వ్యక్తం చేశారు. ఒక అరాచక పాలన, సైకో పాలన కొనసాగుతుం దన్నారు. హైదరాబాదును అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీయేనని అక్కడ ఐటీ సాఫ్ట్వేర్ కంపెనీలు తెచ్చింది టిడిపి పార్టీయే కానీ ఒక సైకో పాలనలో ఇప్పటి వరకు రాష్ట్రంలో రాజధాని లేదని, పరిశ్రమలు లేవని, పెట్టుబడులు పెట్టడానికి రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు రావడం లేదని,తెలంగాణ రాష్ట్రానికి రాజధాని హైదరాబాద్ ఉందని, కర్ణాటక రాష్ట్రానికి బెంగళూరు ఉందని, ఆంధ్ర రాష్ట్రానికి చెప్పుకోవడానికి రాజధాని లేదని, రాజధాని మార్చాలని జగన్ ప్రయత్నాలు చేస్తుంటే కోర్టు పార్లమెంటు మొట్టి కాయలు వేసిందన్నారు.

రాష్ట్ర ప్రజలకు నాసిరకం మద్యం తెచ్చి ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేస్తూ ప్రజల రక్తాన్ని డబ్బులు రూపంలో దోచుకుంటూ తాడేపల్లి తన ప్యాలెస్ లో దాచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మంత్రులను, ఎమ్మెల్యేలను, ఎంపీలను ట్రాన్స్ఫర్లు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. అసలు మార్చవలసింది ఎమ్మెల్యేలను కాదని జగన్ నిన్నే మార్చాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సంపద సృష్టించటం తెలియదని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వటం కూడా తెలియదని ధ్వజమెత్తారు. రానున్న 2024 ఎన్నికల్లో సైకో పోవాలి సైకిల్ రావాలని అన్నారు. జగన్ పరిపాలనలో రైతులు, ధాన్యం కొనే నాథుడు కరువైపోయాడని రైతులకు గిట్టుబాటు ధర లేక పీకల లోతు అప్పుల ఊబిలో కూరుకు పోయారన్నారు. వైసిపి పాలనలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు మోసం చేశాడని, కార్పొరేషన్ రుణాలు కూడా ఎత్తివేసారని విమర్శించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, విద్యుత్, వంట గ్యాస్, ఆర్టీసీ, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచారని, ధరలు తగ్గాలంటే సైకో ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు.

విజయం మనదే !

ఆతిథ్య సమ్మేళనంలో 'భూపేష్' ధీమా
భారీ విందులో టీడీపీ నేతలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జరుగనున్న ఎన్నికల్లో విజయం టీడీపీదేనని ఈమారు జమ్మలమడుగు అసెంబ్లీ నియోజక వర్గంలో కూడా పసుపుజెండా రెపరెపలాడడం ఖాయమని ఆ పార్టీ నియోజకవర్గ బాధ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. గురువారం స్థానిక ముద్దనూరు రోడ్డులోని న్యూ కాలనీకి చెందిన పార్టీ సీనియర్ నాయకులు కల్లూరు శ్రీనివాసులురెడ్డి ఇచ్చిన ఆత్మీయ ఆతిథ్య విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భూపేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరిగింది. భూపేష్ మాట్లాడుతూ ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యపర చాలని అదే సమయంలో పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని భవిష్యత్‌కు గ్యారెంటీ పథకాలను వివరించాలని పిలుపునిచ్చారు. ఏమాత్రం అలసత్వం, ఏమరపాటు ప్రదర్శించినా పార్టీకి భారీ నష్టం జరిగే ప్రమాదం లేకపోలేదని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా బాణాసంచా పేలుళ్లతో డప్పువాయిద్యాలతో పూల వర్షం కురిపిస్తూ నాయకులకు ఘన స్వాగతం లభించింది. కార్యక్రమానికి హాజరైన పార్టీ శ్రేణులతో భూపేష్ చాలాసేపు మాట్లాడడం కనిపించింది. శ్రీనివాసులురెడ్డి దుశ్శాలువలు, పూలమాలలతో నేతలను సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన భారీ విందులో పార్టీ శ్రేణులతో పాటు రాష్ట్ర నాయకులు సీఎం సురేష్‌నాయుడు, మండల పార్టీ పర్యవేక్షకులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పాల్గొన్నారు.

రూ.575 కోట్లతో..

(మొదటి పేజీ తరువాయి) ఎస్టీలకు రూ.1.88 కోట్లు, స్త్రీ, శిశుసంక్షేమం కోసం రూ.1.42 కోట్లు, వికలాంగులసంక్షేమం కోసం రూ.84 లక్షలు ఖర్చు చేయనున్నారు. రెవెన్యూ డివిజన్ల ద్వారా ఆస్తిపన్ను, గ్రంథాలయ పన్ను, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నుంచి ఆస్తి పన్ను ద్వారా రూ.47.15కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. నీటి పన్ను ద్వారా రూ.11.13 కోట్లు, ప్రభుత్వ బదిలీ వరివాహక పన్నుల ద్వారా రూ.25 కోట్లు, యూజర్ ఛార్జీల ద్వారా రూ.14.13కోట్లు, బిల్డింగ్‌లైసెన్స్ ఫీజులు ప్రైవేటు ఖాళీ స్థలాలపై పన్ను, ప్రకటనల పన్ను, కొత్త లేఅవుట్లు, ప్లాట్ల సబ్ డివిజన్ ద్వారా రూ.34.16 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. 2023-24 సంవత్సరానికి సవరించబడిన బడ్జెట్లోని సాధారణ, మూలధర ఖాతాలలోని అంత్య నిల్వలను చూసుకొని బడ్జెట్ రూపకల్పన చేశారు. ఖర్చుల విషయంలో కూడా వచ్చే సంవత్సరానికి అంచనాలు రూపొందించారు. తొలుత నగర మేయర్ కె.సురేష్ బాబు మాట్లాడుతూ వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి' ముఖ్యమంత్రిగా బాధ్యతలు దేవట్టినప్పటి నుంచి నాలుగున్నర సంవత్సర కాలంలో రూ.2,597 కోట్ల నగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు బి దేవడుతున్నామని అన్నారు. అధికారులు, కార్పొరేటర్ల సహకారంతో నగర - పాలకసంస్థను అభివృద్ధి బాటలో పయనింప జేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు ముంతాజ్ బేగం, బండి నిత్యానందరెడ్డి, అడిషనల్ కమిషనర్ రమణారెడ్డి, షఫీ, గంగాదేవి, బాలస్వామిరెడ్డి, - మల్లికార్జున, సూర్యనారాయణ, మోతుకూరి సుజాత, వెలిగండ్ల శిరీష, తదితరులు పాల్గొన్నారు.



పాల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర – చెన్నూరు : మండలం లోని కొండ పేట గ్రామం లో రైతు భరోసా కేంద్రాన్ని, పాల కేంద్రాన్ని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లెల్లో ప్రధానంగా ఎక్కువ మంది వ్యవసాయం పైన, పాడి పరిశ్రమ పైన ఆధారపడి జీవిస్తుంటారని, అలాంటి వారి కోసం ఎక్కడో వేరే ఊరిలో ఉండే చోటికి వెళ్లకుండా వారి గ్రామంలోనే వారికి అన్ని వసతులు కల్పించి అందుబాటులో ఉండే విధంగా వ్యవసాయ కేంద్రాన్ని, పాలకేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామంలోనే రైతులకు అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ గ్రామంలోనే రైతు భరోసా కేంద్రాలను, సచివాలయ వ్యవస్థను, పాల కేంద్రాలు, లైబ్రరీలు తదితర వాటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ చిర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జీవన్ భాస్కర్ రెడ్డి, కొండపేట సర్పంచ్ చంద్రయాదవ్, ఎంపిటిసి దుంప నాగిరెడ్డి, యువనాయకులు పిసి కేశవరెడ్డి, మాజీ ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, ఆర్ కె ఆర్ సుబ్బారెడ్డి, కొండపేట గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రలో జిల్లాకు ఎంపికైన బి.మఠం జట్టు

విశాలాంధ్ర–బ్రహ్మంగారి మఠం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బ్రహ్మంగారి మఠం జట్టు జిల్లా స్థాయికి ఎంపిక కావడం హర్షణీయం అని మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి జట్టును అభినందించారు. మొదటి బహుమతి నియోజిక వర్గంలో రూ.30వేలు రూపాయలను అందుకొని జిల్లా స్థాయికి రావడం అభినందనీయం అన్నారు. మఠం మండలంలోని సోమిరెడ్డిపల్లె సచివాలయం–1 పరిధిలోని ఎంపికచేయడం జరిగిందన్నారు. మహిళలు బ్యాడ్మింటన్‌లో సోమిరెడ్డిపల్లె–2 నియోజికవర్గ స్థాయిలో 3వ స్థానంలో ఉన్నారని, కబడ్డి విభాగంలో మల్లేపల్లె మహిళలు రెండవ ప్రైజ్ అని, వాలీబాల్‌లో పురుషులు మున్నెల్లి 3వ ప్రైజ్, స్త్రీలు ముదవాల 2వ ప్రైజ్ సాధించారని అన్నారు. పలువురు అధికారులు కూడ అభినందించారు. వారిని అభినందించిన జడ్పీటీసీ సభ్యులు రామగోవిందారెడ్డి, ఎం పీపీ వీరనారాయణరెడ్డి అభినందించారు. పలువురు స్థానిక సర్పంచ్‌లు కూడ అభినందించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో బ్రహ్మంగారి మఠం నుండి నియోజికవర్గ స్థాయికి ఎంపికకావడం, నియోజికవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జిల్లా స్థాయిలో కూడ ఎంపికై ఎన్నో బహుమతులు అందుకోవాలని అన్నారు. క్రీడ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ముందుకు వెళ్లాలని వారికి ఎప్పటికి ఆశస్సులు ఉంటాయన్నారు.

ఓటే వజ్రాయుధం: టిడిపి



విశాలాంధ్ర–పులివెందుల: ప్రజాస్వామ్య దేశంలో నూతన ప్రభుత్వాలు అధికారంలోకి రావాలంటే ఓటే వజ్రాయుధమని టిడిపి నేత, పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లకు ఓసారి వచ్చే ఎన్నికలు పాలక ప్రభుత్వాలకు ఓటు కీలకమన్నారు నాయకుల పరిపాలన ఉండాలంటే ఓటుతోనే సమాధానం చెప్పాలని మన భవిష్యత్తు మనమే మన ఓటుతోనే నిర్ణయించుకోవాలన్నారు. ప్రజలందరూ ఓటు నమోదు కాని ఎడల తమ తమ పేరు మీద ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆయన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆరోగ్యశ్రీ సేవల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర–కడప రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ సేవలను నిలిపి వేస్తున్నట్లు చెప్పడంతో పేద, సామాన్య మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు లేకుండా పెండింగ్లో ఉన్న బకాయిలు తక్షణమే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కడప రైల్వేస్టేషన్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ ప్రతి జిల్లాలో ప్రవేటు ఆస్పత్రులకు రూ.50 నుంచి రూ.100 కోట్ల మేర ప్రభుత్వం నిధులు బకాయి ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేయి కోట్లకుపైగా బిల్లులను పెండింగ్లో పెట్టింది. గత నెలలో సేవలు బంద్ చేస్తామని ఆస్పత్రి యాజమాన్యాలు హెచ్చరించడంతో కొంత వరకు పెండింగ్ బకాయిలు ప్రభుత్వం చెల్లించిందన్నారు. మిగిలిన పోయిన నిధులు డిసెంబరు 31లోగా చెల్లిస్తామని హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఇచ్చిన హామీ రోజులు గడుస్తున్నా నెరవేరకపోవడంతో ఆస్పత్రుల యాజమాన్యాలు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీ సేవలు గొప్పగా చేస్తున్నామని రెండు దఫాలుగా తన సచివాలయ వాలంటీర్ల ద్వారా గుర్తింపు కార్డులు సరఫరా చేసి చేతులు దులుపుకోవడం సరైనది కాదన్నారు. గురువారం ఉదయం నుంచి కొత్తగా వచ్చే రోగులకు వైద్య సేవలను నిలుపుదల చేస్తున్నట్లు, రోగుల రిజిస్ట్రేషన్లు కూడా ప్రారంభించమని ఆస్పత్రులు ప్రతినిధులు చెబుతున్నారని ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బకాయిలను క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రుల్లో వైద్య సేవలు నిలి పేయడం వల్ల పేద, మధ్యతరగతి, సామాన్య తరగతులు రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందని, అత్యవసర శస్త్ర చికిత్సలను ఆరోగ్య శ్రీ పథకంలో చేయకుండా నిలిపేస్తే రోగులు మరింత ఇబ్బందిపడే అవకాశముంది,దీనిపై ప్రభుత్వం తక్షణమే తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో గూడ్సుల్ హనుమాన్ యూనియన్ నాయకులు మా భాష, చిన్న ఓబులేసు, సుబ్బారామ్, నాగేంద్ర,గంగయ్య, రంగనాయకులు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీ సాయి పాలిటెక్నిక్ విద్యార్థులు

విశాలాంధ్ర– రాయచోటిటౌన్: స్థానిక మాసా పేట శ్రీ సాయి పాలిటెక్నిక్ విద్యార్థిని విద్యార్థులు మొదటి సంవత్సరం పాలిటెక్నిక్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి గారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ విభాగం నుండి డి. అఫ్రీన్ 99.8 శాతంతో మొదటి ర్యాంకు, పి. పూజిత 96.1 శాతంతో రెండవ ర్యాంకు. పి. షాలిని 94.6 శాతంతో మూడవ ర్యాంక్, ఎలక్ట్రికల్ విభాగం నుండి డి ఆర్. హిమ వర్షిత 93.1శాతంతో మొదటి ర్యాంకు డి. శ్రీలత 89.4 శాతంతో రెండవ ర్యాంకు, ఆర్. ధనాంజి 89.3 శాతంతో మూడవ ర్యాంక్ సివిల్ విభాగం నుండి టి. సోమశేఖర్ రెడ్డి 80.1శాతంతో మొదటి ర్యాంకు, డి. మనోజ్ కుమార్ 79 శాతంతో రెండవ ర్యాంకు మరియు మెకానిక్ విభాగం నుండి ఎస్. ఖాదర్ వల్లి 78 శాతంతో మొదటి ర్యాంకు ఎస్. మస్తాన్ 76శాతంతో రెండవ ర్యాంకు సాధించారని వివరించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను మరియు ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, ప్రతి విభాగానికి సమానమైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయని ,ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ ౹ పాలిటెక్నిక్ విభాగపు ఇంచార్జి వి. ప్రతాప్ రావు వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.

భానుకోటలో రామాయణ పఠనం

విశాలాంధ్ర–పులివెందుల: సింహాద్రిపురం మండలం భానుకోట సోమేశ్వర స్వామి ఆలయంలో రామాయణ పఠనం కొనసాగుతోంది. అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఈనెల 22వ తేదీ నుంచి రామాయణ పఠనం కార్యక్రమాన్ని రామాలయంలో ప్రారంభించినట్లు ఆలయ అర్చకులు శివయ్య స్వామి, భాగవత సమాజం నిర్వాహకులు తెలిపారు. వారు మాట్లాడుతూ సుమారు 21 రోజులు పాటు రామాయణ పఠనం కార్యక్రమం కొనసాగుతుందన్నారు. బాల రాముడి విగ్రహ ప్రతిష్ట నేపథ్యంలో ప్రజలందరూ సోదర భావనతో మెలగాలని, సమైక్యత నిర్మాణం చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో పుష్పాల శ్రీనాథరెడ్డి, జయచంద్రారెడ్డి, రత్నం రాజు, సోమిరెడ్డి, తిరుపాల్ రెడ్డి పాల్గొన్నారు.

వేగం కన్నా - ప్రాణం మిన్న

ప్రయాణంలో యువత జాగ్రత్తలు పాటించాలి: ఆర్ఈపిఎల్ ప్రాజెక్ట్ హెడ్ మదన్మోహన్

విశాలాంధ్ర – చెన్నూరు : ప్రయాణం చేసేటప్పుడు యువత స్పీడు తగ్గించి వాహనాన్ని నడపాలని, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలని రాయలసీమ ఎక్స్ప్ వే ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు హెడ్ మదన్మోహన్ పేర్కొన్నారు. 35వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల లో భాగంగా గురువారం చెన్నూరులోని శ్రీ రాజరాజేశ్వరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఆర్ఈపిఎల్ వారి సహకారంతో రోడ్డు భద్రత వారోత్సవాల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రాజెక్ట్ హెడ్ మాట్లాడుతూ ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు వహించాలని ఆయన కోరారు. జాగ్రత్తల గురించి వాటి ప్రాముఖ్యత గురించి, సీటు బెల్టు హెల్మెట్ ధరించడం ద్వారా వాటి వలన జరుగు మంచి చెడులను విద్యార్థులకు వీడియో రూపంలో అవగాహన కల్పించారు. వేగం తగ్గించుకొని ప్రయాణిస్తే బాగుంటుందని ఇంటిదగ్గర మన వాళ్ళు మనకోసం ఎదురు చూస్తుంటారు అన్న భావన ఉండాలని, అలాంటి ఆలోచనతో వాహనాలు నడపాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ హెడ్ అరుణ్ రాజ్, రూట్ మేనేజర్ కొండలరావు, రూట్ ఆఫీసర్ కుతుబుద్దీన్ భాష, రాజరాజేశ్వరి పాఠశాల డైరెక్టర్ చంద్రశేఖర్, కరస్పాండెంట్ డా. రామసుబ్బమ్మ, శ్రీ రాజరాజేశ్వరి, ప్రిన్సిపల్ గురుమూర్తి, రూట్ ఆపరేషన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

వాయిదా పడ్డ మార్కెట్ వేలంపాట

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: కూరగాయల మార్కెట్ వేలంపాట గురువారం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ సమావేశ భవనంలో నిర్వహించారు. మున్సిపల్ సమావేశ భవనంలో కూరగాయల మార్కెట్ వేలంపాట జరిగింది. ఈ మార్కెట్ వేలంపాటలో నలుగురు గుత్తేదారులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య మాట్లాడుతూ మున్సిపల్ సర్కారు వారి వేలంపాట రూ.1కోటి 28లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. గుత్తేదారులు ఎవరు ముందుకు రాకపోవడంతో మార్కెట్ వేలంపాటను కమీషనర్ వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. తదుపరి ఎప్పుడు వేలంపాట నిర్వహించేది తెలియజేస్తామని తెలిపారు.

జగన్ ఓటమిని అంగీకరించినట్లే: తులసిరెడ్డి

విశాలాంధ్ర–వేంపల్లె: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్ తన ఓటమిని అంగీకరించేనట్లని తాము భావిస్తున్నట్లు పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జగన్ నిన్న తిరుపతి లో తన ఓటమిని ఒప్పుకోవడం హర్షణీయమన్నారు. ఎన్నికల కురుక్షేత్రానికి ముందే జగన్ చేతులు పైకెత్తాడని తెలుస్తోందన్నారు. వైయస్ కుటుంబాన్ని చీల్చింది కాంగ్రెస్ కాదని జగనే చీల్చారన్నారు. జగన్ తండ్రి కాంగ్రెస్, చిన్నాన్న కాంగ్రెస్, చెల్లెలు కాంగ్రెస్. జగన్ కాంగ్రెస్‌కు వెన్నుపోటు పొడిచి బయటికి పోయి యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ అని కొత్త పార్టీ పెట్టుకున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని వీలయినంత త్వరగా విడగొట్టమని వై కాపా పార్టీ 2012 డిసెంబర్ 28 న కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. మేనిఫెస్టో లోని 90 శాతం హామీలు అమలు చేశామని జగన్ చెప్పడం పచ్చి అపద్ధమన్నారు. రైతు భరోసా, అందరికీ ఇల్లు, జలయజ్ఞం, మద్యనిషేధం, ఆరోగ్యశ్రీ, ఫీజ్ రీ ఇంబర్స్ మెంట్ తదితర పథకాల అమలులో వైకాపా ప్రభుత్వం ఘోరంగా ఫెయిలయిందని విమర్శించారు.

పరిసరాలు పరిశుభ్రత

విశాలాంధ్ర – వీరబల్లి : అన్నమయ్య జిల్లా వీరబల్లి మండల ఎంపీడీఓ ఆఫీస్ ప్రాంగణం మొత్తాన్ని రేపు జరగబోయే ఘనతంత్ర దినోత్సవం రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినం పురస్కరించుకొని తాజ్యంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేత్కర్ ను స్మరించుకుంటూ ఈ దినం ఆఫీస్ స్టాఫ్ అందరూ కలిసి ఎంపీపీ రాజేంద్రనాద్ రెడ్డి మరియు ఎంపీడీఓ మల్లీశ్వరి మరియు ఇఒపిఆర్డి రామచంద్రా రెడ్డి మరియు ఆఫీస్ స్టాఫ్ పాల్గొని శుభ్రం చేసారు.